

RNI NO. TELTEL/2014/61071

జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :172 | సోమవారం అక్టోబర్ 12, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5



అమెరికా సీనియర్ కమాండర్ ఎదుటే..

ఎఫ్-35పై ఐఏఎఫ్ చీఫ్ ఏపీ సింగ్ చురకలు

- ఎఫ్-35పై అమెరికాకు ఐఏఎఫ్ చీఫ్ ఏపీ సింగ్ చురకలు.
- భారత అధికారులను ఎఫ్-35 దగ్గరకు కూడా రానివ్వరని వ్యాఖ్య.
- ఎఫ్-35 విక్రయంపై అమెరికా నుంచి అధికారిక ప్రతిపాదన రాలేదని వెల్లడి.
- సుఖోయ్ ఎస్‌యూ-57 విమానాలను భారత్‌కు ఇచ్చేందుకు రష్యా సిద్ధం.
- ఎస్‌యూ-57 కొనుగోలుపై ఇంకా నిర్ణయం తీసుకోలేదన్న ఐఏఎఫ్ చీఫ్.

అధునాతన ఎఫ్-35 యుద్ధ విమానాలను విక్రయించేందుకు అమెరికా సిద్ధంగా ఉన్నట్లు కొంతకాలంగా వార్తలు వస్తున్నాయి. అయినప్పటికీ ఈ విషయంలో ఒప్పందం కుదరకపోవడంపై భారత వైమానిక దళం చీఫ్ అమర్ ప్రీత్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. జోధ్‌పూర్‌లో జరిగిన 'తరంగ్ శక్తి-2026' ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతూ.. అమెరికాకు చెందిన ఎఫ్-35 యుద్ధవిమానాల దగ్గరకు కూడా భారత అధికారులను ఆ దేశ సిబ్బంది రానివ్వరని వ్యాఖ్యానించారు. కానీ, దానిని భారత్‌కు విక్రయించడం గురించి మాత్రం మాట్లాడుతుంటుందని అమెరికాకు చురకలు అంటించారు. ఆయన ఈ వ్యాఖ్యలు చేసినప్పుడు యూఎస్ పసిఫిక్ ఎయిర్ ఫోర్సెస్ కమాండర్ జనరల్ కెవిన్ ఆయన పక్కనే ఉండడం గమనార్హం. తమ ఐదో తరం ఫీ-35 యుద్ధ విమానాలను భారత్‌కు విక్రయించేందుకు అమెరికా ఏదైనా అధికారిక ప్రతిపాదన చేసిందా అన్న ప్రశ్నకు స్పందిస్తూ.. ఐఏఎఫ్ చీఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఫీ-35 విషయంలో అగ్రరాజ్యం నుంచి ఎటువంటి అధికారిక ప్రతిపాదన అందలేదని స్పష్టం చేశారు.

2లో▸

మరణ వార్తను దీప్కేకు వెంటనే చెప్పాం.

వీడియో విడుదల చేసిన దిల్లీ పోలీసులు



2లో▸

- దీప్కే నానమ్మ మరణవార్తపై దిల్లీ పోలీసుల వీడియో.
- వెంటనే సమాచారం ఇచ్చామని పోలీసుల వెల్లడి.
- అంత్యక్రియలకు వెళ్లేందుకు సాయం ఆఫర్.
- సాయాన్ని దీప్కే తిరస్కరించారని ప్రకటన.
- విమానంలో దీప్కేను అదుపులోకి తీసుకున్న పోలీసులు.

వైల్డ్‌లైఫ్ పార్క్

ఎన్‌క్లోజర్‌లోకి దూకిన వ్యక్తి..

పులి దాడిలో మృతి..!



2లో▸

- పులి ఎన్‌క్లోజర్ లోకి దూకిన వ్యక్తి ఆ క్రూరమృగం దాడిలో ప్రాణాలు కోల్పోయాడు.
- ఈ ఘటన ఇంగ్లాండ్‌లోని యార్క్‌షైర్ వైల్డ్‌లైఫ్ పార్క్ లో చోటుచేసుకుంది.

దిల్లీలో మరోసారి ఉద్రిక్తతలు.. ఆందోళనకారుల అరెస్ట్



2లో▸

- దిల్లీలో సీఈసీకి వ్యతిరేకంగా విద్యార్థి సంఘాల నిరసన.
- కన్నాట్ ప్లేస్‌లో ఆందోళనకారుల అరెస్ట్.
- సీఈసీపై సీజేఐకి లేఖ రాసిన ఖర్గే, రాహుల్ గాంధీ.
- సోమవారం సీజేఐతో కాంగ్రెస్ నేతల భేటీ.

ఓటు కోల్పోయిన వారిని తీసుకొస్తా..: రామచందర్‌రావుకు పొన్నం సవాల్



హైదరాబాద్: ఓటు కోల్పోయిన ఒక్కరినైనా చూపించగలరా.. అంటూ తెలంగాణ భాజపా చీఫ్ రామచందర్‌రావు చేసిన సవాల్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. ఓటు కోల్పోయిన వారిని తీసుకొస్తానని.. తేదీ, సమయం చెప్పాలని సవాల్ విసిరారు 'సర్' పేరుతో దేశవ్యాప్తంగా 13 కోట్ల మంది ఓట్లు తొలగించారని ఆరోపించారు. రాష్ట్రంలో 70 లక్షల ఓట్లు, హైదరాబాద్‌లో 40లక్షల ఓట్లు పోయాయన్నారు. ఓటరు జాబితా సమగ్ర ప్రక్షాళనను సరిగా చేయాలని.. అంతేగానీ ఓటు కోసం కొట్లాడేవారిని దూషించడం తగదన్నారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో.. అర్హులైన ఓటర్లకు అన్యాయం జరగకూడదని పేర్కొన్నారు.

డ్రగ్స్ పెడ్లర్లకు అడ్డాగా గోవా: రేవంత్‌రెడ్డి



- గోవా డ్రగ్స్ పెడ్లర్లకు అడ్డాగా మారింది: రేవంత్‌రెడ్డి.
- గోవాలో భూములు అన్యాక్రాంతమవుతున్నాయని విమర్శ.
- యువతను డ్రగ్స్‌కు బానిసలుగా మార్చారని ఆరోపణ.
- పేదలు, దళితులు, మైనారిటీలు, ఆదివాసీల ఓట్లు తొలగిస్తున్నారని వ్యాఖ్య.
- మూడోసారి బీజేపీని నమ్మి మోసపోవద్దని

2లో▸

ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు ఎన్ ఫోర్స్‌బుల్

అధికారాలు ఉండాలి

ఇందుకు రాజ్యాంగ సవరణ జరగాలి



- రాజ్యంగా సవరణ కోసం మనమంతా పోరాడాలి
- ఈ దేశంలో ఉన్న కమిషన్లన్నీ అడ్వయిజరీ బాడీలుగానే మిగిలిపోయాయి
- కంపీటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా, ఎలక్షన్ కమిషన్ కు ఉన్న అధికారాలు ఎస్సీ కమిషన్ కు ఉండాలి
- ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రౌండ్ టేబుల్ సమావేశంలో టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత

2లో▸

విజయవాడ సరస్ మేళా.. దేశానికి ఆదర్శం కావాలి:



అమరావతి: ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఇక్కడ జరిగే సరస్ మేళా.. దేశానికి ఆదర్శంగా నిలవాలన్నారు. వివిధ శాఖల అధికారులు, మంత్రులతో చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. విజయవాడ ఉత్సవ్ 2.0లో సెలబ్రేషన్, ట్రెడిషన్ ఉండాలని, దేవాదాయ, పర్యాటకశాఖ, జిల్లా యంత్రాంగం కలిసి ఉత్సవాలను విజయవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు.

పేజీ 2లో ▶

అన్ని రంగాల్లో ఏపీ అభివృద్ధి చెందుతోంది: చిరంజీవి



2లో▸

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

సంపాదకీయం

సుప్రీంకోర్టు సీరియస్‌గా ఉంటేనే!

ఏది నిజం? ఏది అబద్ధం! అని ఎవరు చెప్పాలి? ఎవరి మాటలు నమ్మాలి? ఇంత పెద్ద దేశంలో ఏది సత్యమో? ఏది అసత్యమో? చెప్పగలిగే వ్యవస్థే లేదా? ప్రజలలో విశ్వాసం నింపగలిగే వ్యవస్థ ఒక్కటి కూడా మిగలలేదా? ప్రభుత్వాలకు భయపడుతూనో లేక ప్రభుత్వాలను తిట్టుకుంటూనో బతికేయాలా? ఓటర్ల జాబితా నిశిత పరిశీలన పేరిట ఓట్ల చోరీ జరుగుతోందన్న ప్రతిపక్షాల ఆరోపణల్లో వాస్తవం ఉందా? ఈ అంశంపై ప్రభుత్వంగానీ, ఎన్నికల కమిషన్‌గానీ ఎందుకు నోరు మెదపడం లేదు? ఆందోళనలతో దేశ రాజధాని అట్టుడుకుతున్నప్పటికీ న్యాయ వ్యవస్థ సైతం ఎందుకు మౌనంగా ఉంటోంది? ప్రజాస్వామ్యంలో ప్రజల ప్రాథమిక హక్కు అయిన ఓటును చోరీ చేస్తున్నారని ఆరోపిస్తున్నప్పుడు అందులో నిజం ఉందో లేదో చెప్పాల్సిన బాధ్యత సంబంధిత వ్యవస్థలకు లేదా? దేశ ప్రజలను వేధిస్తున్న ప్రశ్నలు ఇవి! ఎస్ఐఆర్ విషయంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఇప్పుడు వివాదం ఎందుకు ఏర్పడింది? అన్న ప్రశ్నకు కూడా సమాధానం లభించడం లేదు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో అటు ప్రతిపక్ష పార్టీలు, ఇటు కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమాలు చేస్తున్నప్పటికీ ఎన్నికల కమిషన్ బెల్లం కొట్టిన రాయిలా ఉండిపోవడం ఏమిటి? తాము ఆదేశాలు ఇవ్వకపోయినా ఫాం--6లో మార్పులు చేశారని స్వయంగా సుప్రీంకోర్టు చెబుతున్నప్పటికీ... ఆ విషయమై దేశ ప్రజల సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌కు లేదా? దేశంలో ఓట్ చోరీ జరుగుతోందని ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ చాలా కాలంగా ఆరోపిస్తున్నారు. అయితే, ఎస్ఐఆర్ విషయంలో ఎన్నికల కమిషనర్ల మధ్య తీవ్ర విభేదాలు చోటుచేసుకున్నాయని ఒక ఆంగ్ల పత్రిక వార్త ప్రచురించే వరకు ఓటు చోరీ అంశాన్ని ప్రజలు సీరియస్‌గా తీసుకోలేదు. ఎన్నికలు జరుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వాలు ఏర్పడుతూనే ఉన్నాయి. పశ్చిమ బెంగాల్ ఎన్నిక సందర్భంగా ఈ ప్రక్రియపై చర్చ తీవ్రంగా వచ్చింది. అప్పటి ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సుప్రీంకోర్టును ఆశ్రయించి స్వయంగా కోర్టులో వాదించారు. అయితే ఓటర్లను అక్రమంగా తొలగిస్తున్నారన్న ఆధారాలు ఉంటే మళ్లీ తమను ఆశ్రయించవచ్చునని పేర్కొంటూ సుప్రీంకోర్టు ఆ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పశ్చిమ బెంగాల్‌లో తొలగించిన ఓటర్లను ఎన్నికల తర్వాత మళ్లీ జోడించినట్టుగా వార్తలు వచ్చాయి. దీంతో ప్రతిపక్షాల ఆరోపణలకు బలం చేకూరినట్టయింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలన్న డిమాండ్ తెరపైకి వచ్చింది. ప్రతిపక్షాలతో కాక్రోచ్ జనతా పార్టీ కూడా స్వరం కలిపింది. ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్టుగా జ్ఞానేశ్ కుమార్ అనే ఒక్క వ్యక్తి అనుకుంటే 13 కోట్ల మంది ఓటర్లను జాబితాల నుంచి తొలగించగలరా? ఇంత పెద్ద దేశంలో, ఎన్నికల కమిషన్ అజమాయిషీలో లక్షలాది మంది ఉద్యోగులు పనిచేస్తారు. జ్ఞానేశ్ కుమార్ కోరుకున్నంత మాత్రాన వాళ్లందరూ తప్పుడు పనులు చేయడానికి సిద్ధపడతారా?

సందట్లో సడేమియా అన్నట్టుగా 2024లో ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎన్నికల్లో కూడా ఫలితాలు తారుమారు అయ్యాయని కొందరు ఆరోపించడం మొదలెట్టారు. ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా ఎన్నికల ఫలితాలు ఉంటే ప్రజల్లో అశాంతి ఏర్పడదా? 'దున్నపోతు ఈనింది అంటే దూడను కట్టేయమను' అన్న చందంగా కొంత మంది స్వరం కలిపారు. ఆంధ్రప్రదేశ్ విషయమే తీసుకుందాం! ఆ రాష్ట్రంలో కూడా ఎన్నికల విధుల్లో లక్షలాది మంది ఉద్యోగులు పాల్గొన్నారు. వారిలో తెలుగుదేశం పార్టీ అభిమానులతో పాటు వైసీపీ అభిమానులు కూడా ఉంటారు కదా? ఉన్న ఓట్ల సంఖ్య కంటే అధికంగా ఓట్లు పోలైనట్టుగా రికార్డులు సృష్టించినా, ఈవీఎంలలో మార్పులు చేసినా వైసీపీ అభిమానులు ఊరుకుంటారా? ఎన్నికల సందర్భంగా రిగ్గింగ్ చేయడం, దొంగ ఓట్లు వేయడం మనకు తెలిసిందే. ఇప్పుడు సరికొత్త అంశాలు తెర మీదకు వస్తున్నాయి. పోలింగ్ కేంద్రాలలో మొత్తం ఓట్లు ఎన్ని? పోలైన ఓట్లు ఎన్ని? అన్నది సరిచూసుకొని ప్రిసైడింగ్ అధికారి సంతకం చేస్తారు. బ్యాలెట్ పత్రాలతో ఎన్నికలు జరిగినప్పుడు ఓట్ల రిగ్గింగ్ జరిగిన సంఘటనలు వెలుగులోకి వచ్చాయి. ఈవీఎంల వాడకం మొదలయ్యాక రిగ్గింగ్ ఆరోపణలు తెరమరుగయ్యాయి. అయితే ఓడిన పార్టీలు ఫలితాలు వెలువడిన తర్వాత ఈవీఎంల గోల్‌మాల్ జరిగిందని కొద్ది రోజులు ఆరోపించి, ఆనక మౌనంగా ఉండిపోతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఎన్నికలు జరిగి రెండున్నరేళ్లు పూర్తవుతున్న వేళ ప్రజా తీర్పును తారుమారు చేశారన్న వాదనలు మొదలయ్యాయి. వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి సహా ఆయనకు మద్దతు ఇస్తున్న వారందరూ ఈ వాదనలను నమ్ముతున్నారు. జగన్‌రెడ్డి పాలనను ప్రజలు తిరస్కరించారన్న వాస్తవాన్ని అంగీకరించలేకపోతున్నారు. బటన్లు నొక్కడం ద్వారా జగన్‌రెడ్డి అద్భుతమైన పాలన అందించారని ఇలాంటి వారంతా బలంగా నమ్ముతున్నారు. ఈ క్రమంలో గత ఎన్నికల్లో జగన్‌రెడ్డి ఓడిపోలేదనేదాకా ప్రచారం చేస్తున్నారు. పార్టీ కార్యకర్తలు, అభిమానుల్లో ఆత్మవిశ్వాసం నింపడానికి రాజకీయ పార్టీలు ఏవేవో చెబుతుంటాయి. నిజానికి వారు కూడా తమ వాదనలను సీరియస్‌గా తీసుకోరు. అయితే మేధావులు, తటస్థ వాదులమని చెప్పుకొనేవారు కూడా ఈవీఎంల గోల్‌మాల్ జరిగిందని మాట్లాడటం ఆశ్చర్యంగా ఉంది. 2019 ఎన్నికల తర్వాత ఓటమి నెపాన్ని ఈవీఎంలపై వేయడానికి చంద్రబాబు ప్రయత్నించినప్పుడు ఎగతాళి చేసినవాళ్లు కూడా ఇప్పుడు ఈవీఎంలను నిందించే ప్రయత్నం చేయడం హాస్యాస్పదంగా ఉంది. 'ఎన్నికల్లో మేమే గెలిచాం లేదా ఫలానా వాళ్లు గెలిచారు. గెలిచినవాళ్లే పరాజితులు' అని చెప్పుకోవడం వల్ల ఆత్మానందం లభిస్తే లభించవచ్చునుగానీ సామాన్య ప్రజలకు వ్యవస్థల పట్ల నమ్మకం పోతుందన్న వాస్తవాన్ని మేధావులుగా చలామణి అవుతున్న వాళ్లు ఆలోచించాలి కదా!

అదే జరిగి ఉంటే...

జాతీయ స్థాయిలో ఓట్ చోరీ జరుగుతోందన్న ఆరోపణల విషయానికి వద్దాం! ఇందులో ఎంత నిజం ఉంది? ఎన్నికల కమిషనే ఈ అక్రమానికి పాల్పడుతోందా? లేక రాజకీయ పార్టీలు ఆ పని చేస్తున్నాయా? అన్నది తేలాల్సి ఉంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌తో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ పని చేయిస్తున్నారన్నది ప్రతిపక్షాల తాజా ఆరోపణ. ఓట్ల చోరీ ద్వారా భారతీయ జనతా పార్టీ వరుస విజయాలు సాధిస్తోందన్న ఆరోపణలే నిజమైతే 2024లో బీజేపీ సొంతంగా మెజారిటీ సీట్లు సాధించలేకపోవడం ఏమిటి? ఎన్నికల ప్రచారం సందర్భంగా చెప్పుకున్నట్టుగా సొంతంగా 400 సీట్లు గెలవడానికి ఎవరు అడ్డొస్తారు? ఇలాంటి సందేహాల నడుమ ప్రతిపక్షాల ఆరోపణల్లో పస లేదేమోనన్న సందేహం కలుగుతోంది. అయితే, ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా అక్రమ వలసదారులు, డూప్లికేట్ ఓటర్లను జాబితా నుంచి తొలగిస్తారు. మన దేశంలో పలువురికి ఒకచోటికంటే ఎక్కువ చోట్ల ఓటు హక్కు ఉంటోంది. హైదరాబాద్ విషయమే తీసుకుందాం! తెలంగాణలోని పలు జిల్లాలకు చెందిన వారితో పాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు కూడా హైదరాబాద్‌లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారు. వారిలో అత్యధికులకు తమ స్వస్థలాలతో పాటు హైదరాబాద్‌లో కూడా ఓటు హక్కు ఉంటోంది. ఎస్ఐఆర్ వల్ల ఇలాంటి వారి ఓట్లు తొలగిపోతాయి. జరగాల్సింది ఇదే! అయితే రాజకీయ పార్టీల కుయుక్తుల వల్ల ఓట్ల తొలగింపు జరుగుతున్నట్టుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక వర్గం వారి ఓట్ల తొలగింపుపై భారతీయ జనతా పార్టీ దృష్టి పెట్టిందని ప్రత్యర్థులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ పాత్ర ఏమిటి? అన్న ప్రశ్న ఉత్పన్నం అవుతోంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఒక్కరే దేశవ్యాప్తంగా ఓట్లు తొలగించలేరు కదా? లక్షలాది మంది బీఎల్ఓలు ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొంటున్నప్పుడు వారిలో అన్ని వర్గాల వారూ ఉంటారు. వాళ్లందరూ బీజేపీకి అనుకూలంగా పనిచేశారని చెప్పలేం కదా? బీఎల్ఓల పనితీరులో లోపాలు ఉంటే ఉండవచ్చునుగానీ మొత్తం ప్రక్రియ అపసవ్యం అని చెప్పలేని పరిస్థితి. శుక్రవారం నాడు కొన్ని ఉప ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. అన్ని చోట్లా అధికార పార్టీయే గెలిచింది. తమిళనాడు విషయమే తీసుకుందాం! తాజా ఎన్నికల్లో అన్నాడీఎంకే తరఫున నెగ్గి ముఖ్యమంత్రి విజయ్ పార్టీలో చేరిన ఇద్దరు రాజీనామా చేయడంతో జరిగిన ఉప ఎన్నికల్లో అధికార పార్టీనే గెలిచింది. ఆ రెండు నియోజకవర్గాలూ అన్నాడీఎంకేకు బలమైన సీట్లు. కానీ ఈ రెండు చోట్లా డీఎంకే ద్వితీయ స్థానానికే పరిమితమైంది. కేంద్రంలో బీజేపీ పెద్దలు, డీఎంకే అధినేతకు మధ్య లోపాయికారీ అవగాహన ఉందని ప్రచారం ఉంది. అలాంటప్పుడు అక్కడ ఫలితాలు డీఎంకేకు అనుకూలంగా రావాలి కదా? కానీ అధికార పార్టీకి అనుకూలంగానే ఫలితాలు వచ్చాయి కదా? ఈ నేపథ్యంలోనే ఓట్ చోరీపై ప్రతిపక్షాల ఆరోపణలు నమ్మాలో, ఎన్నికల కమిషన్ చెబుతున్నది నమ్మాలో తెలియని పరిస్థితి ఏర్పడింది. సందేహాలు నివృత్తి చేయవలసినవారు మౌనంగా ఉండిపోవడంతో అనుమానాలు బలపడటం సహజం.ప్రతిపక్షాలతోపాటు కాక్రోచ్ జనతా పార్టీ తలపెట్టిన ఆందోళనను పోలీసు బలగాలను ప్రయోగించి అణచివేయడం సమస్యకు పరిష్కారం కాదు. ఎస్ఐఆర్ విషయంలో ప్రధాన ఎన్నికల కమిషనర్‌తో మిగతా ఇద్దరు కమిషనర్లు తీవ్రంగా విభేదించినట్టు వచ్చిన వార్తలపైన అయినా స్పష్టత ఇవ్వాలి కదా? ఓట్ చోరీపై పిటిషన్లు దాఖలైనప్పుడు సుప్రీంకోర్టు అయినా సీరియస్‌గా తీసుకొని ఉంటే సమస్య ఇంత దూరం వచ్చేది కాదేమో! మహిళలపై అత్యాచారాలకు పాల్పడే వారి వెన్నులో వణుకు పుట్టే పరిస్థితి రావాలని సుప్రీంకోర్టు ఇటీవల వ్యాఖ్యానించింది. నిజమే, మహిళల విషయంలోనే కాదు ఎటువంటి నేరం చేయాలనుకునే వారైనా భయపడే పరిస్థితి ఉండాలి. అయితే, అలాంటి పరిస్థితి ఉండాలంటే సంబంధిత వ్యవస్థలలో జవాబుదారీతనం ఉండాలి కదా? వ్యవస్థలన్నీ బాధ్యతతో, జవాబుదారీతనంతో పనిచేస్తే నేరస్థుల వెన్నులో వణుకు పుట్టదా? వ్యవస్థలలో జవాబుదారీతనం లోపించడం వల్లనే నేరస్థులు రొమ్ము విరుచుకొని తిరగగలుగుతున్నారు. ఏమి చేసినా చెల్లుబాటు అవుతుందన్న భావన ఏర్పడిన విషయం వాస్తవం కాదా? ఈ పరిస్థితికి న్యాయ వ్యవస్థ ప్రధాన బాధ్యత తీసుకోవాలి. వైఎస్ వివేకానందరెడ్డి హత్య ఉదంతమే తీసుకుందాం. ఈ హత్య వెనుక కర్త కర్మ క్రియ ఎవరో అందరికీ తెలిసిందే. దర్యాప్తు

ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు ఎన్ ఫోర్సెబుల్

అధికారాలు ఉండాలి

మొదటిపేజీ తరువాయి

ఎస్సీ, ఎస్టీ కమిషన్ సహా దేశంలో ఉన్న అన్ని కమిషన్లకు ఎన్ ఫోర్సెబుల్ అధికారాలు ఉండాలని.. అందుకోసం రాజ్యాంగ సవరణ జరగాల్సిన అవసరముందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కేవలం అడ్వయిరీ బాడీగా ఉన్న కమిషన్ కు రాజకీయ నాయకులు లేదా రిటైర్డ్ జడ్జిలలో ఎవరు ఛైర్మన్ గా ఉన్న ప్రయోజనం ఉండదని అన్నారు. ముందు ఎస్సీ, ఎస్టీ కమిషన్ కు ఎన్ ఫోర్సెబుల్ అధికారాలు వచ్చేలా మనం పోరాటం చేయాలని సూచించారు. స్వాతంత్రం వచ్చి 80 ఏళ్లు గడుస్తున్న ఆ దిశగా ఎవరూ ఆలోచించకపోవడం విచారకరమన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలపై ఒత్తిడి తెచ్చి రాజ్యాంగ సవరణ జరిగేలా చూడాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్లు ఇచ్చిన వందలాది తీర్పులను అసలు అమలు చేయడమే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహారాష్ట్రలో ఓ ఉద్యోగి ప్రమోషన్ కు సంబంధించి ఎస్సీ కమిషన్ ఇచ్చిన తీర్పును హైకోర్టులో సవాల్ చేశారని ఆ కేసులో ఎస్సీ కమిషన్ తీర్పును అమలు చేయాలన్న రూల్ లేదని హైకోర్టు కొట్టివేసిందన్నారు. నేరెళ్ల సంఘటనకు సంబంధించి ఇప్పటికీ ఎస్సీ కమిషన్ రిపోర్ట్ ఇవ్వలేదని.. ఒక వేళ ఇచ్చినా ఆ రిపోర్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలన్న రూల్ లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్లు టూత్ లెస్ టైగర్లు అన్న విధంగా మారిపోయాయని విచారం వ్యక్తం చేశారు.

ఈసీ, సెబీ తరహా చర్యలు చేపట్టే అధికారం ఉండాలి

ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరగాలంటే ఆయా కమిషన్లు చెబితే కచ్చితంగా చర్యలు తీసుకునే విధానం ఉండాలని కవిత అన్నారు. ఎలక్షన్ కమిషన్, కంపీటీషన్ ఆఫ్ ఇండియా, సెబీ లాంటి సంస్థలకు డైరెక్ట్ గా చర్యలు తీసుకునే అధికారాలు ఉన్నాయని గుర్తు చేశారు. అందుకే అక్కడికొచ్చే సమస్యలు వెంటనే పరిష్కారమవుతున్నాయని చెప్పారు. ఎలక్షన్ కమిషన్ కు ఉన్న అధికారాల కారణంగానే దేశంలో 13 కోట్ల మంది ఓట్లు తొలగించిందన్నారు. మన వద్ద మహిళ, చిల్డ్రన్, మానవ హక్కుల కమిషన్లు కూడా అడ్వయిజరీ బాడీలేనన్నారు. అదే అభివృద్ధి చెందిన దేశాల్లో మానవ హక్కుల కమిషన్ కు అన్ని అధికారులుంటాయని చెప్పారు. మన దేశంలో మాత్రం సామాన్యలకు కాకుండా వ్యాపార వేత్తలకు మాత్రమే ప్రత్యేక కమిషన్లు, హక్కులున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సెబీ లాంటి వ్యాపారులకు ఉపయోగపడే సంస్థకు సర్వ అధికారాలు ఇచ్చారని చెప్పారు. ఆ సంస్థలో అంబానీ, అదానీ మనుషులు ఉండటంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ పారిశ్రామిక వేత్తలు ఎవరైనా వస్తే ఎదగనివ్వటం లేదన్నారు.

అధికారంలోకి వచ్చాక ఎస్సీ, ఎస్టీలకు వేర్వేరు కమిషన్లు

తెలంగాణలో ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఒక్కటిగా ఉందని..కానీ ఎస్సీలకు, ఎస్టీలకు వేర్వేరుగా కమిషన్లు ఉండాల్సిన అవసరముందని కవిత చెప్పారు. తాము అధికారంలోకి వచ్చాక ఎస్సీ, ఎస్టీలకు వేర్వేరుగా కమిషన్లను ఏర్పాటు చేస్తామన్నారు. అప్పటి వరకు అందుకోసం పోరాటం చేస్తామని చెప్పారు. కేంద్రంలో, ఉమ్మడి రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలకు వేర్వేరుగా కమిషన్లు ఉండేవని గుర్తు చేశారు. తెలంగాణ వచ్చాక ఎస్సీ, ఎస్టీ కమిషన్ ను వేర్వేరుగా కాకుండా కలిపి ఉంచారన్నారు. ఎస్టీల సమస్యలు వేరైతే, ఎస్సీల సమస్యలు వేరని ఆమె చెప్పారు. వేల ఏళ్లుగా అగ్రకులాల కారణంగా ఎస్సీ లు వివక్ష, దోపిడీ, అత్యాచారాలు, అవమానాలు ఎదుర్కొని ఎంతో అన్యాయానికి గురయ్యారన్నారు. ఎస్టీలు ఎప్పుడు స్వాతంత్రంగా ఉండేవాళ్లని వాళ్ల పోరాటం వేరని చెప్పారు. ప్రజల బాధలు తెలిసిన వ్యక్తులు కమిషన్ చైర్మన్ గా ఉంటేనే ఆయా వర్గాల వారికి న్యాయం జరుగుతుందని తెలిపారు. అన్ని రంగాల్లో ఉన్నట్లుగానే రాజకీయాల్లోనూ కొంతమంది చెడ్డవాళ్లు ఉంటారని.. అంతమాత్రాన మొత్తం వ్యవస్థను తప్పుబట్టటం సరికాదని అన్నారు. ప్రజల అర్ధత తెలిసిన వారిని కమిషన్ ఛైర్మన్ గా నియమిస్తే బాగుంటుందన్నారు. దాని కన్నా ముందు ఎన్ ఫోర్సెబుల్ అధికారాల కోసం పోరాటం ముఖ్యమని సూచించారు.

డ్రగ్స్ పెడ్లర్లకు అడ్డాగా గోవా: రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

పనాజీ: గోవాలోని భూములు అన్యాక్రాంతమవుతున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. భాజపాతో ఇక్కడి ప్రజలు విసిగిపోయారని చెప్పారు. గోవా సీఎం ప్రమోద్ సావంత్ కాదు.. ప్రాపర్టీ సావంత్ అంటున్నారని వ్యాఖ్యానించారు. గోవా పర్యటనకు వెళ్లిన ఆయన.. అక్కడ ఏర్పాటు చేసిన 'గోయ్ రాఖోన్స్' యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దిల్లీలో నిరసనల వల్ల రాహుల్ గాంధీ రాలేకపోయారని, ఆయన ప్రతినిధిగా ఇక్కడికి వచ్చానని చెప్పారు.

సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ పేరుతో ప్రధాని మోదీ.. పేదల ఓట్లను తొలగిస్తున్నారని విమర్శించారు. పేదలు, దళితులు, మైనారిటీలు, ఆదివాసీల ఓట్లను తొలగిస్తున్నారని మండిపడ్డారు. "గోవా యువతను డ్రగ్స్‌కు బానిసలుగా మార్చారు. ఈ రాష్ట్రాన్ని డ్రగ్స్ పెడ్లర్ల అడ్డాగా మార్చారు. రెండుసార్లు గోవా ప్రజలు మోసపోయారు. మూడోసారి భాజపాను నమ్మి గోవా ప్రజలు మోసపోవద్దు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావాల్సిన అవసరం ఉంది" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

బీసీలు రాజకీయంగా ఎదగొద్దనే గొడ్డలిపార్టీ కుట్ర: నిమ్మల



పాలకొల్లు: తెదేపాతోనే బడుగు, బలహీనవర్గాలకు రాజకీయ స్వాతంత్ర్యమని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. బీసీలకు 34శాతం రిజర్వేషన్లు ఇస్తే.. కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకున్నారని మండిపడ్డారు. బీసీలు రాజకీయంగా ఎదగకూడదనే గొడ్డలి పార్టీ కుట్రలు చేస్తోందని విమర్శించారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పరిధిలోని ఎన్టీఆర్ కాలనీలో విద్యుత్ సౌకర్యాన్ని నిమ్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజారెడ్డి నుంచి జగన్ వరకు ఆ కుటుంబం బీసీలను అణగదొక్కుతోందని ఆరోపించారు.

బస్సులో ప్రయాణిస్తూ.. గుండెపోటుతో యువకుడి మృతి

చౌటుప్పల్: ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో ప్రయాణిస్తుండగా గుండెపోటు రావడంతో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో ఆదివారం చోటుచేసుకుంది. పల్నాడు జిల్లా నాదెండ్ల గ్రామానికి చెందిన గంగవరపు చైతన్య (33) ఐదేళ్ల క్రితం యూకే వెళ్లి మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశాడు. రెండు నెలల క్రితం హైదరాబాద్‌కు వచ్చి అద్దె గదిలో ఉంటూ రీసెర్చ్ స్కాలర్‌గా ఉన్నత చదువులు కొనసాగిస్తున్నాడు. ఈ నెల 10న ఉదయం తన అన్న గంగవరపు అవినాశ్‌కు ఫోన్ చేసి, ఛాతినొప్పితో బాధపడుతున్నానని, ఇంటికి వస్తానని తెలిపాడు.

అమెరికా సీనియర్ కమాండర్ ఎదుటే..

మొదటిపేజీ తరువాయి

రష్యా (=బంంఱు) తమ ఐదోతరం అత్యాధునిక స్టెల్త్ యుద్ధ విమానం సుఖోయ్ ఎస్‌యూ-57 (ూబ-57)ను భారత్‌కు అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. అయితే ఆ విమానాన్ని కొనుగోలు చేయాలా వద్దా అనే విషయంపై ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. కాగా, జోధ్‌పూర్‌లో 'తరంగ్ శక్తి-2026' పేరుతో నిర్వహించిన యుద్ధ విమానాల విన్యాసాలలో భారత వైమానిక దళంతో పాటు మరో ఏడు దేశాలకు చెందిన వైమానిక దళాలు పాల్గొన్నాయి.

మరణ వార్తను దీప్కేకు వెంటనే చెప్పాం.

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేకు ఆయన నానమ్మ మరణవార్తను తెలియజేయలేదన్న ఆరోపణలను దిల్లీ పోలీసులు ఖండించారు. ఆ విషాద వార్తను అత్యంత సున్నితంగా ఆయనకు తెలియజేశామని, అంత్యక్రియలకు సొంత ఊరు వెళ్లేందుకు ప్రయాణ ఏర్పాట్లలో సాయం చేస్తామని కూడా చెప్పామన్నారు. ఈ మేరకు ఆదివారం ఓ వీడియోను విడుదల చేశారు.

తన కుమారుడికి నానమ్మ మరణవార్తను చెప్పలేదని దీప్కే తల్లి ఆరోపించారు. సీజేపీ కూడా ఇదే తరహా ఆరోపణలు చేయడంతో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ నేహా యాదవ్ విలేకరుల సమావేశంలో ఈ వీడియోను మీడియాకు ప్రదర్శించారు. సమాచారం అందిన వెంటనే దీప్కేకు నానమ్మ మరణవార్త గురించి, అంత్యక్రియలు జరిగే సమయం గురించి తెలియజేశామని నేహా యాదవ్ చెప్పారు. మానవతా దృక్పథంతో సొంతూరు వెళ్లేందుకు అవసరమైన సాయమూ అందిస్తామన్నారు. కానీ ఆ సహాయాన్ని తీసుకునేందుకు ఆయన నిరాకరించారని తెలిపారు. కుటుంబ సభ్యులతో మాట్లాడేందుకు కూడా అవకాశం కల్పించామన్నారు. జంతర్ మంతర్ వద్ద నిరసనకు వెళుతుండగా.. విమానంలో ఉండగానే దీప్కేను అదుపులోకి తీసుకున్నారు. మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచాక విడుదల చేశారు.

వైల్డ్‌లైఫ్ పార్క్ ఎన్‌క్లోజర్‌లోకి దూకిన వ్యక్తి.. పులి దాడిలో మృతి..!

మొదటిపేజీ తరువాయి

పులి ఎన్‌క్లోజర్ లోకి దూకిన వ్యక్తి ఆ క్రూరమృగం దాడిలో ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన ఇంగ్లాండ్‌లోని యార్క్‌షైర్ వైల్డ్‌లైఫ్ పార్క్ లో చోటుచేసుకుంది. శనివారం మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో ఓ వ్యక్తి సిబ్బంది కళ్లుగప్పి పులి ఎన్‌క్లోజర్‌లోకి ప్రవేశించాడు. దీంతో పులి ఒక్కసారిగా అతడిపై దూకి తీవ్రంగా గాయపర్చింది. అతడిని కాపాడడానికి సిబ్బంది ఎంత ప్రయత్నించినప్పటికీ లాభం లేకుండా పోయింది. పులి దాడిలో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడికి సంబంధించిన వివరాలను అధికారులు వెల్లడించలేదు. ఘటన నేపథ్యంలో ఆదివారం వైల్డ్‌లైఫ్ పార్క్‌ను మూసివేశారు.

ఈ ఘటనలో పులిపై కాల్పులు జరిపినట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని.. అది ఎన్‌క్లోజర్‌లోనే ఉందని వైల్డ్‌లైఫ్ పార్క్ యాజమాన్యం వెల్లడించింది. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై దర్యాప్తు చేపట్టినట్లు తెలిపింది. ఎన్‌క్లోజర్‌లోకి ప్రవేశించిన వ్యక్తిపై పులి దాడి చేసిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

దిల్లీలో మరోసారి ఉద్రిక్తతలు.. ఆందోళనకారుల అరెస్ట్

మొదటిపేజీ తరువాయి

దేశరాజధానిలో మరోసారి ఉద్రిక్తతలు చెలరేగాయి. సీఈసీకి వ్యతిరేకంగా విద్యార్థి సంఘాలు ఆందోళన చేపట్టాయి. కన్నాట్ ప్లేస్‌లో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ సంఘాలు నిరసన చేపట్టడంతో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలపై భారత ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాసినట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ వెల్లడించారు. సోమవారం సాయంత్రం సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌ను కలవనున్నట్లు తెలిపారు.

కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయాలు, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై ఎన్నికల కమిషనర్ల అభ్యంతరాలు, ఓట్ల తొలగింపుపై జోక్యం చేసుకోవాలని సీజేఐకి విజ్ఞప్తి చేయనున్నట్లు ఖర్గే (ఖఘ్ముతీస్త్రవ) పేర్కొన్నారు. శనివారం దిల్లీలో అప్రకటిత అత్యవసర పరిస్థితి ఏర్పడిందని.. నేడు కూడా అది కొనసాగుతోందని విమర్శలు గుప్పించారు. 'శనివారం ప్రధాని, హోంమంత్రి కలిసి దిల్లీలో గందరగోళం సృష్టించారు. 32వేల మంది పోలీసులు, 7,500 మంది సీఆర్పీఎఫ్ సిబ్బందిని మోహరించారు. యువత ఆందోళన పట్ల ప్రభుత్వం భయపడుతోందనడానికి ఈ చర్యలే నిదర్శనం. దిల్లీలో వారు విధించిన ఆంక్షలు ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం. ప్రజాస్వామ్యాన్ని, ప్రజల రాజ్యాంగ హక్కులను పరిరక్షించేందుకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మా పోరాటం కొనసాగుతుంది' అని ఖర్గే పేర్కొన్నారు.

విజయవాడ సరస్ మేళా.. దేశానికి ఆదర్శం కావాలి:

మొదటిపేజీ తరువాయి

మరోవైపు 'అడవి తల్లి బాట'ను ముందుకు తీసుకెళ్తున్న పవన్‌కు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిప

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
సోమవారం అక్టోబర్ 12, 2026

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు కి మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్

- ఓటు హక్కు కోల్పోయిన వారందరినీ తీసుకొస్తా.. తేదీ, సమయం చెప్పండి
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఓట్ల తొలగింపుపై సమాధానం చెప్పాలి
- ఓటు బచావో - దేశ్ బచావో - ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకుందాం -
- మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ అక్టోబర్ 11 జన తెలంగాణ

తెలంగాణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు రాంచందర్ రావు గారు ఓటర్ల జాబితా సవరణలో ఏవైనా తప్పులు జరిగితే వాటిని సరిదిద్దుకుందామని, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడేందుకు బీజేపీ కార్యకర్తలు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిస్తే ప్రజాస్వామ్యానికి మేలు జరిగేది. అని తెలిపారు

కానీ ఓటర్ల జాబితా సవరణపై జరుగుతున్న ఆందోళనలను తప్పుబడుతూ, ఓటు హక్కు కోల్పోయిన వారు ఎవరైనా ఉన్నారా అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు ప్రశ్నించడం సరికాదు. అని తెలిపారు

సర్ పై తప్పుడు ఆరోపణలు తిప్పి కొట్టాలి అంటున్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు గారికి నా సవాలు అని

మీరు తేదీ, సమయం చెప్పండి. పోలీస్ ఫోర్స్ పెట్టుకొని అరెస్టులు చేయించడం కాదు..

ఓటు హక్కు కోల్పోయామని ఆందోళన చెందుతున్న బాధితులను, వారి ఆధారాలతో సహా మీ ముందుకు తీసుకొస్తాను.

రాంచందర్ రావు మా సవాల్‌ను స్వీకరించి తేదీ, సమయం ప్రకటించాలి. అని

ఓటు హక్కు కోల్పోయిన బాధితులను మీ ముందుకు తీసుకొస్తాం.

ఎన్నికల సంఘం రికార్డులను పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. అని తెలిపారు

ఓటర్ల జాబితాలో జరిగిన తొలగింపులపై ఎన్నికల రికార్డులను పరిశీలించి వాస్తవాలను ప్రజలకు వివరించండన్నారు

నా ఓటుతో సహా, నా తండ్రి పేరు సత్తయ్య, సత్యనారాయణ గౌడ్ వంటి పేర్లలో ఉన్న వ్యత్యాసాలను సాకుగా చూపి నేను ఆధారాలు చూపేకపోతే నా ఓటు తొలగించే ప్రయత్నం జరిగింది..

అర్హులైన వారి ఓట్లను తొలగించే ప్రయత్నాలు జరిగితే వాటిపై సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికారులకు, ఎన్నికల వ్యవస్థకు ఉంది. ఇలాంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికీ న్యాయం జరగాలన్నారు

దేశ వ్యాప్తంగా 13 కోట్ల ఓట్లు పోయాయి.. రాష్ట్ర రాజధాని లోనే 40 లక్షల ఓట్లు కోల్పోయాయి.. రాష్ట్ర వ్యాప్తంగా 70 లక్షల ఓట్లు సవరణ పేరుతో తొలగి పోయాయి..

ఓటర్ల జాబితా సవరణ పేరుతో అర్హులైన ఓటర్లకు అన్యాయం జరగకూడదన్నారు

ఓటర్ల జాబితా సవరణ అనేది పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలి. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించబడకుండా చూడటం ఎన్నికల సంఘం బాధ్యత. దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఓట్లు తొలగించబడుతున్నాయనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో, ఎన్ని ఓట్లు తొలగించారు? వాటిలో అనర్హులైనవారి ఓట్లు ఎన్ని? అర్హులైనవారి ఓట్లు పొరపాటున తొలగించబడ్డాయా? అనే అంశాలపై స్పష్టమైన వివరాలు వెల్లడించాలి.

ముఖ్యంగా బీజేపీ కి వ్యతిరేకంగా ఉండే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన ఓట్లు తోలగించబడ్డాయి..

పేదలు, వృద్ధులు, నిరక్షరాస్యులు, రోజువారీ కూలీలు తమ ఓటు హక్కును నిరూపించుకోవడానికి కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి వచ్చిందన్నారు

ఆధార్ వంటి గుర్తింపు పత్రాలు ఉన్నప్పటికీ ఇతర ఆధారాలు సమర్పించాలని కోరితే, సాధారణ ప్రజలు తమ హక్కును ఎలా కాపాడుకోవాలో ఎన్నికల సంఘం స్పష్టంగా తెలియజేయాలి.

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు గారి ఉదంతమే ఒక ప్రశ్నను లేవనెత్తుతోంది. అని పేర్కొన్నారు

ఓటరు తన గుర్తింపును నిరూపించుకోవడానికి, అవసరమైన పత్రాలను సమర్పించడానికి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తే సామాన్యుల పరిస్థితి ఏమిటి? మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు గారు స్వయంగా ఒక ఇంటర్వ్యూ లో అన్నారు..

ఓటరు నమోదు, ఆధారాల సమర్పణ అంశంపై వచ్చిన ఇంటర్వ్యూ వివరాలను కూడా పరిశీలించాలనీ

సామాన్య ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను తేలికగా తీసుకోకూడదనీ

ఓటు హక్కు అనేది కేవలం ఒక గుర్తింపు కాదు. అది రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కు.

ఓటరు జాబితాలో తప్పులు ఉంటే వాటిని సరిదిద్దాలి. కానీ ఆ పేరుతో అర్హులైన పౌరుల ఓటు హక్కు తొలగిపోకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు

ఓటు హక్కు పరిరక్షణ కోసం ప్రజలు ప్రశ్నిస్తే వారిని కించపరిచే విధంగా మాట్లాడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం.

రాజ్యాంగం, ప్రజాస్వామ్యం పట్ల గౌరవం ఉన్న ప్రతి ఒక్కరూ ఓటర్ల జాబితాలో పారదర్శకత కోసం నిలబడాలి. అని వెల్లడించారు

అర్హులైన ఒక్క ఓటరు కూడా తన హక్కును కోల్పోకూడదన్నదే మా డిమాండ్. అని పేర్కొన్నారు

ఓటు తొలగినవద్దని ఉద్యమం చేస్తున్న వారిని అవమానించడం తగదు..

ఎనభై ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ప్రజలు తమ ఓటు హక్కును కాపాడుకోవడానికి పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడటం ఆందోళనకరం.

అందుకే "ఓటు బచావో – దేశ్ బచావో – ప్రజాస్వామ్యాన్ని కాపాడండి – రాజ్యాంగాన్ని కాపాడండి" అనే నినాదంతో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించాల్సిన అవసరం ఏర్పడింది. అని తెలిపారు

దొంగ ఓట్లతో బీజేపీ మళ్ళీ అధికారంలోకి రావాలనుకుంటుంది

- ఈసీ,ఈడీ, సీబీఐలను అడ్డుపెట్టుకుని మోదీ పాలన కొనసాగుతుంది
- రెండేళ్లలో ఎస్ఎల్ బిసి పూర్తి చేసి నల్లగొండ దాహార్తి తీరుస్తాం
- గత పదేళ్లలో కేసీఆర్‌కు కుర్చీపై ఉన్న ధ్యాస ప్రాజెక్టులు పూర్తి చేయడంపై లేకుండేది
- ఎస్ఎల్ బిసిని నాడు తీవ్రంగా నిర్లక్ష్యయానికి గురైంది
- రెండేళ్లలో ఎస్ఎల్ బిసి సొరంగం పూర్తి చేసి కృష్ణమ్మ నీళ్లతో నల్లగొండ ప్రజల కాళ్లు తడుపుతా
- గుడిసెలు లేని తెలంగాణే ఇందిరమ్మ రాజ్య లక్ష్యం
- నాడు పేదలు ఇండ్లు అడిగితే కేసీఆర్ దాడులు చేపించాడు
- కాంగ్రెస్ హయంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు
- తెలంగాణ రోడ్లు దేశానికి రోల్ మోడల్ గా చేస్తాను
- నల్గొండ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర రోడ్లు, భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

హైదరాబాద్ అక్టోబర్ 11 జన తెలంగాణ

పేదవాడికి సొంతింటి కల నెరవేర్చి, గుడిసె లేని తెలంగాణను నిర్మించడమే ఇందిరమ్మ రాజ్య లక్ష్యమని రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండ నియోజకవర్గంలో 74కోట్ల రూపాయల అంచనా వ్యయంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు భారీగా తరలివచ్చి మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం తెల్లకుంటి గూడెం నుండి శేరిలింగోటం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.

అభివృద్ధి పనుల వివరాలు

1.41 కోట్ల రూపాయలతో కనగల్ మండలంలోని తెల్లకుంటిగూడెం నుండి తొరగల్లు, జంగమాయి గూడెం మీదుగా ముషంపల్లి గ్రామం వరకు రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన

2.33 కోట్ల రూపాయలతో నల్గొండ-నిడమానూరు రోడ్డు నుండి చెట్ల చెన్నారం, చిన్నమాదారం మరియు తంగెళ్లవారిగూడెం మీదుగా ముషంపల్లి గ్రామం వరకు రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి

అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ

గుడిసెలు లేని తెలంగాణే ఇందిరమ్మ రాజ్య లక్ష్యం

కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే సంక్షేమ పాలన అని,పేదవాడికి సొంతింటి కల నెరవేర్చి, గుడిసె లేని తెలంగాణను నిర్మించడమే ఇందిరమ్మ రాజ్య లక్ష్యమని పేర్కొన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు.ఇందులో భాగంగా తెల్లకంటిగూడెం మీద ప్రేమతో ఇందిరమ్మ ఇండ్ల పైలాన్ ప్రాజెక్టులో చేర్చనని, ఇందులో భాగంగా మొదటి దశలో 107 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి పూర్తి చేశామని, గ్రామంలో మిగిలిపోయిన అర్హులైన కుటుంబాలకు కూడా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం హయంలో పేదలు ఇండ్ల పట్టాలు అడిగితే బిఆర్ఎస్ నాయకులు దాడి చేసారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇండ్లు మంజూరు చేశామని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఇళ్ల మంజూరులో ఎల్-1 ఎల్-3, లో సాంకేతిక సమస్యలున్నా అర్హులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రజా ప్రభుత్వంలో సన్నబియ్యం.. కేసీఆర్ హయాంలో దొడ్డుబియ్యం

అర్హుడైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డుతో పాటు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు."గతంలో కేసీఆర్, కేటీఆర్ తాము సన్నబియ్యం తింటూ ప్రజలకు దొడ్డుబియ్యం పెట్టేవారు. కానీ, నేడు ప్రజా ప్రభుత్వంలో పేదలకు ఇచ్చే సన్నబియ్యాన్నే ముఖ్యమంత్రి, నేను తింటున్నాం" అని వ్యాఖ్యానించారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం, స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు, రైతులకు రూ. 2 లక్షల వరకు పంట రుణమాఫీ వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని, బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు చిలకపచ్చ రంగు చీరలు అందించి సంక్షేమ రాజ్యానికి కేర్ అడ్రస్ గా ప్రజా ప్రభుత్వం నిలిచిందన్నారు.

గత పదేళ్లలో కేసీఆర్‌కు కుర్చీపై ఉన్న ధ్యాస ప్రాజెక్టులు పూర్తి చేయడంపై లేకుండే

గత పదేళ్లలో కేసీఆర్‌కు కుర్చీపై ఉన్న ధ్యాస ప్రాజెక్టులు పూర్తి చేయడంపై లేకుండేదని విమర్శించారు.ఎస్ఎల్ బిసిని నాడు తీవ్రంగా నిర్లక్ష్యం చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పులిచింతల శంకుస్థాపన చేసి ఏపీకి 3వ పంటకు నీళ్లు తరలిస్తుంటే తాను అడ్డుకొని ఎస్ఎల్ బిసి ప్రాజెక్ట్ సాధించానని ఈ సందర్భంగా గుర్తు చేశారు.రెండేళ్లలో ఎస్-ఎల్ బిసి సొరంగం పూర్తి చేసి కృష్ణమ్మ నీళ్లతో నల్లగొండ ప్రజల కాళ్లు తడుపుతా" అని మాట ఇచ్చారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గి కరువు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ప్రభుత్వం తాగునీటికి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.తాగునీటిని వృథా చేయకుండా కాపాడుకోవాలని కోరారు.నాగార్జునసాగర్‌లో నీటి నిల్వలు తక్కువగా ఉన్నప్పటికీ, పరిసర గ్రామాల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని చెరువులను నింపేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు.ఎస్ఎల్ బిసి పూర్తి చేసి రైతులకు రెండు పంటలకు సాగునీరు అందించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు

తెలంగాణ రోడ్లు దేశానికి రోల్ మోడల్ గా చేస్తాను

ఆర్ అండ్ బి శాఖ మంత్రిగా తెలంగాణ రోడ్లు దేశానికి రోల్ మోడల్ గా చేస్తానని పేర్కొన్నారు. రాష్ట్రంలో 20వేల కోట్లతో హ్యామ్ రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు.నల్లగొండ జిల్లాలో 1600 కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. రూ.900 కోట్లతో నల్గొండ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టామని , రహదారుల అభివృద్ధితో పరిశ్రమలు, రైస్ మిల్లులు ఏర్పాటవుతాయని, రవాణా సౌకర్యాలు మెరుగై, తద్వారా యువతకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయని మంత్రి తెలిపారు. భూముల విలువ కూడా పెరుగుతాయన్నారు.జిల్లాలోని ప్రతి గూడెం, గ్రామానికి డబుల్ రోడ్డు సౌకర్యం కల్పిస్తామని స్పష్టం చేశారు.

ఈసీ,ఈడీ, సీబీఐలను అడ్డుపెట్టుకుని మోదీ పాలన కొనసాగుతుంది

బీజేపీ దొంగ ఓట్లతో మళ్ళీ అధికారంలోకి రావడానికి యత్నిస్తోందని మంత్రి ఆరోపించారు. దేశంలో దళితులు, ముస్లింలు, క్రిస్టియన్లకు చెందిన దాదాపు 13 కోట్ల ఓట్లను తొలగించారని, కొన్ని రాష్ట్రాల్లో దొంగ ఓట్లతోనే బీజేపీ పీఠమెక్కిందని విమర్శించారు.ప్రధాని మోదీ ఈసీ, ఈడీ, సీబీఐలను అడ్డుపెట్టుకుని పాలన సాగిస్తున్నారని, ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసే వరకు రాహుల్ గాంధీ పోరాటం కొనసాగుతుందని, తాను కూడా ఆ పోరాటంలో భాగస్వామి కావడం కోసం ఢిల్లీ వెళ్తున్నానని తెలిపారు.వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని ప్రజలు భావిస్తున్నారని,కాంగ్రెస్ లక్ష్యం కూడ అదేనని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ హేమలత,జీ జెడ్పీటీసీ గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించాలి

- ఊరు వాడలా సంబరాలు అంబరాన్నంటేలా ఏర్పాట్లు చేయాలి
- ట్యాంక్‌బండ్‌పై సద్దుల బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలి
- బతుకమ్మ ఏర్పాట్లపై అధికారులకు మంత్రి జూపల్లి దిశానిర్దేశం

హైదరాబాద్, అక్టోబర్ 11: జన తెలంగాణ

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ ఉత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. నగరాలు, పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా ఊరు వాడలా బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై నిర్వహించే సద్దుల బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.

ఆదివారం బేగంపేటలోని టూరిజం ప్లాజాలో బతుకమ్మ ఉత్సవాల నిర్వహణ, ఏర్పాట్లపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. వివిధ విభాగాల అధిపతులు తమకు అప్పగించిన బాధ్యతలను



సమర్థంగా నిర్వర్తిస్తూ, ప్రతిరోజూ నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆదేశించారు.

తెలంగాణ అస్తిత్వం, సంస్కృతి, సంప్రదాయాలు, ప్రకృతితో ముడిపడిన జీవన విధానానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను ప్రజలకు మరింత చేరువ చేయాలని మంత్రి సూచించారు. ఉత్సవాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా విస్తృత ఏర్పాట్లు చేయాలని, ప్రముఖులు, సెలబ్రిటీలను భాగస్వాములను చేసి బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో బతుకమ్మ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగేలా చూడాలని, ముఖ్యంగా ట్యాంక్‌బండ్‌పై నిర్వహించే సద్దుల బతుకమ్మ వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఉత్సవాల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని విభాగాలు ముందస్తు ప్రణాళికతో సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.

ఈ సమీక్ష సమావేశంలో పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణిప్రసాద్, తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ క్రాంతి వల్లూరి, పర్యాటక శాఖ డైరెక్టర్ లక్ష్మణ్ రంజిత్ నాయక్, భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ నర్సింహారెడ్డి, వారసత్వ శాఖ డైరెక్టర్ డాక్టర్ అర్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

60 మద్యం బాటిల్ లో పట్టివేత...



హైదరాబాద్ అక్టోబర్ 11 జన తెలంగాణ

ఎన్ ఫోర్స్ మెంట్ హైదరాబాద్ టీం, డిటిఎఫ్ టీం, రాజేంద్రనగర్, మీర్పేట్ ఎక్సైజ్ స్టేషన్లో సిబ్బంది కలిసి బెంగళూరు హైవే రాజీవ్ గాంధీ ఎయిర్ పోర్ట్ సమీపంలో వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 60 మద్యం బాటిల్లు పట్టుబడినట్లు ఈ ఎస్ ప్రవీణ్ తెలిపారు. మద్యం బాటిళ్ల ను శంషాబాద్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు ఈ ఎస్ తెలిపారు.

1.1 కేజీల గంజాయి పట్టివేత..



హైదరాబాద్ అక్టోబర్ 11 జన తెలంగాణ

దూల్‌పేట్ మంగురు బస్తి ప్రాంతంలో అభిషేక్ సింగ్ అనే వ్యక్తి స్కూటీపై తరలిస్తుండగా పట్టుకున్నట్లు సిఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఇదే బస్తీలో ఎస్టిఎఫ్ బీటింగ్ కేసర్ వద్ద 250 గ్రాముల గంజాయిని సీజ్ చేసి దూల్‌పేట్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించారు. నిందిస్తే పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి గంజాయిని సీజ్ చేసినట్లు సిఐ పేర్కొన్నారు.

ట్రావెల్ ఎటూరిజం ఫెయిర్

హైదరాబాద్ అక్టోబర్ 11 జన తెలంగాణ



హైదరాబాద్ హైటెక్స్ లో అక్టోబర్ 9 నుంచి 11వరకు మూడు రోజులుగా జరిగిన ట్రావెల్ ఎటూరిజం ఫెయిర్ ఈవెంట్ లో దాదాపు 1విదేశీ , 8రాష్ట్రాలు100స్టాలు 200ఎగ్జిబిటర్లు దేశ వి దేశ టూర్ ఆపరేటరులు ట్రావెల్ ఎజెంట్ దాదాపు 6000 పాల్గున ఈ ఎగ్జిబిషన్ లో తెలంగాణ పర్యాటకా నికి ఉత్తమ బెస్ట్ డెకరేషన్ అవార్డును హైదరాబాద్ ఎరంగారెడ్డిజిల్లా పర్యాటక అధికారి ఎస్.ప్రభాకర్ టీటీఫ్ ఎండీ రాజీవ్ అగ్రవాల్ చేతులమీద అవార్డు అందుకున్నారు.

నైపుణ్యంతో కొలువుల బాట! సింగరేణి ఆర్జీ--1 నైపుణ్య

- శిక్షణ కేంద్రం నుంచి 112 మంది ఉద్యోగాలకు ఎంపిక
- ఫాక్స్‌కాన్లో 87 మంది మహిళలకు అవకాశం

హైదరాబాద్ అక్టోబర్ 11 జన తెలంగాణ



తొలి విడతలో బయలుదేరిన 55 మంది మహిళలు సింగరేణి ప్రభావిత ప్రాంతాల నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణతో ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ప్రజా ప్రభుత్వ సంకల్పం సత్ఫలితాలనిస్తోంది. రామగుండం--1 ఏరియాలోని సింగరేణి జీవీటీసీ నైపుణ్యాభివృద్ధి కేంద్రం ద్వారా తాజాగా 154 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. 127 మంది మహిళా అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కాగా.. వీరిలో 87 మంది హైదరాబాద్లోని ఫాక్స్‌కాన్ కంపెనీలో ఉద్యోగాలకు ఎంపిక కాగా, మరో 27 మంది పురుష అభ్యర్థులు సోలార్ టెక్నీషియన్ ఇంటర్వ్యూలకు హాజరు కాగా.. వీరిలో 25 మంది సోలార్ టెక్నీషియన్లుగా ఉద్యోగాల్లో చేరనున్నారు. ఫాక్స్‌కాన్కు ఎంపికైన మహిళల్లో తొలి విడతగా 55 మంది ఆదివారం గోదావరిఖని నుంచి హైదరాబాద్కు బయలుదేరారు.

శిక్షణ నుంచి ఉపాధి వరకు

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క రెండేళ్ల క్రితం ప్రారంభించిన ఈ కేంద్రం స్థానిక యువతకు నైపుణ్య శిక్షణతోపాటు ఉద్యోగ అవకాశాలను అందిస్తోంది. గత రెండేళ్లలో 500 మందికి పైగా ఉపాధి అవకాశాలు కల్పించింది. మార్కెట్ లో డిమాండ్ ఉన్న కోర్సుల్లో శిక్షణ ఇస్తూ ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటోంది.

మహిళలకు తయారీ రంగంలో అవకాశాలు

ఫాక్స్‌కాన్ కంపెనీ ఆధ్వర్యంలో గత వారం జీవీటీసీ నైపుణ్యాభివృద్ధి కేంద్రంలో మహిళా అభ్యర్థులకు ప్రత్యేక ఉద్యోగ ఇంటర్వ్యూలు నిర్వహించారు. హైదరాబాద్లోని కంపెనీ తయారీ కేంద్రంలో ఆపిల్ ఇయర్‌పాడ్స్, ఎలక్ట్రానిక్ విడిభాగాల అసెంబ్లింగ్ విభాగాల్లో పనిచేసేందుకు 87 మంది మహిళలను ఎంపిక చేశారు. స్థానిక మహిళలకు పారిశ్రామిక రంగంలో లభించిన ఈ అవకాశాలు వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పడనున్నాయి. సోలార్ టెక్నీషియన్ కోర్సులో శిక్షణ పొందిన 25 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు ఆర్జీ--1 జీఎం డి. లలిత్ కుమార్ తెలిపారు. వీరు పది రోజుల్లో ఎల్ అండ్ ఎన్ కంపెనీలో ఉద్యోగాల్లో చేరనున్నట్లు పేర్కొన్నారు.

నైపుణ్యాలతో భవిష్యత్తుకు పునాది

సింగరేణి ప్రభావిత ప్రాంతాల యువతకు ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు సంస్థ కృషి చేస్తోందని జీఎం శ్రీ డి. లలిత్ కుమార్ అన్నారు. శిక్షణను ఉద్యోగ అవకాశాలతో అనుసంధానించడం ద్వారా యువత మెరుగైన భవిష్యత్తును నిర్మించుకునే అవకాశం లభిస్తోందని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని, క్రమశిక్షణతో పనిచేస్తూ వృత్తిలో ఎదగాలని సూచించారు.

కార్యక్రమంలో ఎస్పో టు జీఎం ఎస్.కె. చంద్రశేఖర్, ఏఐటీయూసీ డివ్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, టాస్క్ మేనేజర్ డాక్టర్ కౌసల్య, ఎల్ అండ్ ఎన్ డైరెక్టర్ కౌశల్, ఫాక్స్‌కాన్ హెచ్ఆర్ ప్రతినిధి ఆర్. శ్రీనివాస్, జీవీటీసీ మేనేజర్ మాధవరెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రవణ్ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

వేగంగా... క్షేమంగా....

- కేబీఆర్ పార్క్ చుట్టూ విజయవంతమైన వన్ వే
- మరింత సజావుగా వాహనాలు పరుగెత్తేలా వసతుల కల్పన
- చురుగ్గా సాగుతున్న జంక్షన్ల విస్తరణ, ఫ్లైఓవర్ నిర్మాణం
- విలువైన స్థలాల ఇచ్చిన బాలకృష్ణ, శబ్దాలయా స్టూడియో, భవ్య కన్‌స్ట్రక్షన్స్

హైదరాబాద్ అక్టోబర్ 11 జన తెలంగాణ

బండి వేగం అందుకునేలోగా పడిపోయే ట్రాఫిక్ సిగ్నళ్లు.. రహదారులను మించిన కూడళ్లు.. ఆగుతూ.. సాగుతూ.. వాహనదారులకు నిత్యం నరకం కనిపించే కేబీఆర్ పార్క్ చుట్టూ ప్రయాణం.. ఒక్క ఆలోచనతో మారిపోయింది.. ప్రయోగాత్మకంగా పరిశీలించిన వన్ వే విధానం విజయవంతమైంది. దాంతో దానిని శాశ్వతంగా మార్చివేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పుడు కేబీఆర్ పార్క్ చుట్టూ ప్రయాణం సజావుగా సాగుతోంది. అయితే, ఇందులోనూ చిన్న, చిన్న సమస్యలున్నాయి. వాటన్నింటిని పరిష్కరించి మరింత వేగంగా, క్షేమంగా ట్రాఫిక్ సాగేందుకు జీహెచ్ఎంసీ పనులు చేపడుతోంది..

హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరంగా మార్చాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో నగరంలో వివిధ పనులు వేగంగా సాగుతున్నాయి. ఈ క్రమంలోనే కేబీఆర్ పార్క్ పనులను చేపట్టారు. కేబీఆర్ పార్క్ చుట్టూ ఉన్న జంక్షన్లు ఎత్తుపల్లాలుగా, కొన్ని చోట్ల పెద్దవిగా, మరికొన్ని చోట్ల చిన్నవిగా ఉన్నాయి. అలాగే ఇతర ప్రాంతాలకు మళ్లే మార్గాలు సక్రమంగా లేవు. ఈ నేపథ్యంలో వాటిని సరైన విధంగా మార్పులు చేస్తున్నారు. ప్రధానంగా అగ్రసేన్ జంక్షన్‌తో పాటు కీలకమైన రోటరీ ఐలాండ్‌ల వద్ద పెద్ద ఎత్తున మార్పులు చేస్తున్నారు. వన్-వే ట్రాఫిక్ సజావుగా సాగడానికి, వాహనాలు సురక్షితంగా ఒక లేన్ నుంచి మరో లేన్‌కు మారడానికి వీలుగా ఫిల్మ్ నగర్ జంక్షన్,రోడ్ నెం. 45 జంక్షన్ల వద్ద ట్రాఫిక్ ఛానలైజేషన్ ఐలాండ్‌లను (ట్రాఫిక్ విభజన దిమ్మెలు) ఏర్పాటు చేస్తున్నారు. కేబీఆర్ పార్క్ సమీపంలోకి చేరిన వాహనాలు ఎక్కడా ఆగకుండా వెళ్లడంతో పాటు ఎటువంటి ఆటంకం లేకుండా ఎడమ వైపునకు (ఖీతీవవ రావత్-ుబతీఅం) మళ్లేందుకు, అలాగే ముందుకు సాగేందుకు వీలుగా శాశ్వత వన్-వే విధానానికి అనుగుణంగా అన్ని జంక్షన్ ఐలాండ్‌లను పునఃనిర్మిస్తున్నారు.

పాదచారుల భద్రతకు పెద్దపీట...

వన్-వే విధానంతో సహజంగానే వాహనాల వేగం పెరుగుతుంది. ఈ క్రమంలో ద్విచక్ర వాహనదారులు, పాదచారుల భద్రతకు పెద్దపీట వేసేందుకు వాహనాలు ఎక్కడ ఎటు వైపు మళ్లుతాయి.. ఎక్కడా క్రాసింగ్ ఉంది.. ఎక్కడ మళ్లాలనే దానిని చూపేలా రహదారులపై గుర్తులు, సైట్ లైన్స్ (ాఅస్త్రష్ట్రశ్రీఅవం), క్రాసింగ్ పాయింట్లు, ప్రత్యేక వీవింగ్ జోన్‌ల (ఔఝజఅఅస్త్ర శీఅవం) పనులు చేపడుతున్నారు.



అయిదు జంక్షన్లు దాటేలా ఎలివేటెడ్ కారిడార్....

ముఫఖం జా కాలేజ్ నుంచి జూబ్లీహిల్స్ చెక్ పోస్టు వరకు 4.3 కిలోమీటర్ల దూరం 6-వరుసల ఎలివేటెడ్ కారిడార్ పనులు జోరుగా సాగుతున్నాయి. పర్యావరణహితంగా, వేగంగా నిర్మించేందుకు రూ.1,090 కోట్లతో స్టీల్ ఫ్లైఓవర్ నిర్మాణం ప్రారంభించారు. ఈ ఎలివేటెడ్ కారిడార్ నుంచి బంజారాహిల్స్ రోడ్ నెం: 1ను అనుసంధానించేలా ప్రత్యేక కనెక్టింగ్ ర్యాంప్ నిర్మిస్తున్నారు. ఈ ఎలివేటెడ్ కారిడార్‌తో 5 ప్రధాన ట్రాఫిక్ జంక్షన్‌ల వద్ద ఆగే పని లేకుండా పోతుంది. ఫలితంగా ప్రయాణ సమయం తగ్గడంతో పాటు వాహనాల ఇంధన వినియోగం గణనీయంగా తగ్గి వాహనదారులకు సమయం, డబ్బులు ఆదా అవుతాయి. ఈ ఎలివేటెడ్ కారిడార్‌తో కింద రహదారి విస్తరణ పనులు చేపట్టాల్సిన అవసరం లేకుండా పోయింది. ఈ ఎలివేటెడ్ కారిడార్‌కు బదులుగా రహదారుల విస్తరణ చేపడితే ప్రైవేట్ ఆస్తుల సేకరణకే సుమారు రూ.1000 కోట్లు వెచ్చించాల్సి వచ్చేది. ఆ రూపేణా ఖజానాకు మేలు జరగడంతో పాటు ప్రైవేట్ భూములు సేకరించాల్సిన ఇబ్బంది లేకుండా పోయింది.

పెద్ద మనస్సు చాటుకున్న బాలకృష్ణ, శబ్దాలయ, భవ్య కన్‌స్ట్రక్షన్స్

కేబీఆర్ పార్క్ చుట్టూ వన్ వే సజావుగా సాగాలంటే పలు చోట్ల విలువైన ఆస్తులు సేకరించాల్సి వచ్చింది. అందులో ప్రధానమైనవి సినీ నటుడు బాలకృష్ణ ఇంటి స్థలం, శబ్దాలయా స్టూడియో, భవ్య కన్‌స్ట్రక్షన్ భవనం... అయితే, తమ స్థలాలు ఇచ్చేందుకు వారంతా ముందుకొచ్చారు. ఇక్కడ గజం రూ.4 నుంచి రూ.5 లక్షలు పలుకుతోంది. భారీ ధరతో పాటు నగరం నడిబొడ్డున ఉన్న స్థలాలు కావడంతో నివాసం, వ్యాపారానికి ఇవి ఎంతో కీలకమైనవి.

బంజారాహిల్స్/జూబ్లీహిల్స్ నుంచి కేబుల్ బ్రిడ్జ్, దుర్గం చెరువు, నాలెడ్జ్ సిటీ (హైటెక్ సిటీ) వైపు వెళ్లే భారీ రద్దీని నివారించాలంటే సినీ నటుడు బాలకృష్ణ ఇంటి ముందున రోడ్ నెం: 45 జంక్షన్‌ను బాగా విస్తరించాల్సి ఉంది. ఇందుకోసం అధికారులు బాలకృష్ణను సంప్రదించగా తాను ఉంటున్న ఇంటి స్థలంలో సుమారు 862.77 చదరపు గజాలు ఇచ్చేందుకుఆయన అంగీకరించారు. ఈ జంక్షన్‌ను విస్తరిస్తే టెక్ పార్కుల వైపు వెళ్లే మార్గాల్లో ట్రాఫిక్ జామ్ కాదు. దీంతో ప్రతిరోజూ ప్రధాన ఐటీ హబ్‌లకు వెళ్లే వేలాది మంది ఉద్యోగుల ప్రయాణం సులభమవుతుంది. బాలకృష్ణ కోసం



ఎన్టీఆర్ 1982లో ఆ ఇంటిని నిర్మించి ఇచ్చారు. దశాబ్దాలుగా బాలకృష్ణ ఆ ఇంట్లోనే ఉంటున్నారు. నందమూరి కుటుంబ వేడుకలకు ఆ ఇల్లు ఓ వేదిక. ఎన్టీఆర్ తన అభిమానులను ఆ ఇంటి నుంచే కలిసేవారు.. ఇంత అనుబంధం ఉన్నా ప్రజా ప్రయోజనాల కోసం ఆ స్థలాన్ని ఇచ్చేందుకు బాలకృష్ణ అంగీకరించారు. ప్రస్తుత పనులతో బాలకృష్ణ ఇంటిలోని ఓ భవనం సగానికి పైగా పోతోంది. ఆయన సైతం ఇక్కడి నుంచి మారాల్సి వస్తుంది. అయినా పరిహారం తీసుకోకుండానే ఆయన స్థలం ఇచ్చివేశారు. టీడీఆర్ తీసుకునేందుకు అంగీకరించారు.

కేబీఆర్ ఎంట్రన్స్ జంక్షన్ వద్ద శబ్దాలయా స్టూడియో ఉంది. ఈ జంక్షన్ వన్-వేకు ఎంట్రన్స్‌గా ఉంది. పంజాగుట్ట, ఎన్ఎఫ్‌సిఎల్ (బీఖీజూ) నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ (జీఎజూ) వైపు వచ్చే భారీ ట్రాఫిక్‌ను ఇది నియంత్రిస్తుంది. ఈ జంక్షన్ వద్ద ఎటువంటి ఆటంకం లేకుండా ఫ్రీ లెఫ్ట్-టర్న్ సాగేందుకు, ఇతర మార్గాల్లోకి మళ్లే వాహనాలు ట్రాఫిక్ జామ్‌లలో చిక్కుకోకుండా సజావుగా సాగిపోవడానికి ఇక్కడ విస్తరణ అవసరం. ఇందుకు శబ్దాలయా స్టూడియోకు చెందిన సుమారు 608 చదరపు గజాలు స్థలం అవసరమైంది. ఆ మొత్తాన్ని పరిహారం తీసుకోకుండా టీడీఆర్‌తోనే శబ్దాలయా యాజమాన్యం ఇచ్చింది. ఈ పనులతో శబ్దాలయా స్టూడియో ప్రహరీతో పూర్తిగా పోవడంతో పాటు ప్రధాన భవనం వరకు పనులు సాగుతున్నాయి.

జూబ్లీహిల్స్ లోపలి కాలనీలను ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలి, పశ్చిమ ఐటీ కారిడార్‌తో ఫిల్మ్ నగర్ జంక్షన్ అనుసంధానిస్తుంది. ఈ జంక్షన్ వద్ద రోడ్డు మార్పులతో వాహనాల లేన్ మార్పులకు ఎటువంటి ఆటంకాలు ఉండవు. దీంతో బ్యాంకింగ్, టెక్ హబ్‌ల వైపు వెళ్లే కార్పొరేట్ రవాణా వాహనాలు, ప్రైవేట్ వాహనాలు ఎక్కడా ఆగకుండా నిరంతరాయంగా వెళ్లడానికి వీలవుతుంది. ఇక్కడ పనుల కోసం భవ్య కన్‌స్ట్రక్షన్ కు సుమారు 341.33 చదరపు గజాలు స్థలాన్ని పరిహారం తీసుకోకుండా టీడీఆర్‌తో అప్పగించింది. ఈ పనుల్లో భవ్య కన్ స్ట్రక్షన్‌కు చెందిన భవనం పూర్తిగా పోతోంది.

జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో 'యంగ్ ఇండియా పోలీస్ స్కూల్' విద్యార్థుల ప్రతిభ

ఘనంగా 9 పతకాలు కైవసం

3 స్వర్ణాలు, 3 రజతాలు, 3 కాంస్యాలు సాధించిన క్రీడాకారులు

హైదరాబాద్ అక్టోబర్ 11 జన తెలంగాణ



రంగారెడ్డి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో నగరానికి చెందిన యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. తమ పట్టుదల, క్రీడాస్ఫూర్తితో ట్రాక్ అండ్ ఫీల్డ్ ఈవెంట్లలో రాణించి ఏకంగా 9 పతకాలు (3 స్వర్ణాలు, 3 రజతాలు, 3 కాంస్యాలు) సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు.

బాలికల అండర్-10 విభాగంలో సిహెచ్. లాస్య శ్రీ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంది. 60 మీటర్లు, 200 మీటర్ల పరుగు పందెంలో రెండు స్వర్ణ పతకాలను కైవసం చేసుకుని స్టార్ పెర్ఫార్మర్‌గా నిలిచింది. ఇదే విభాగంలో లంక పార్వతి నిలకడైన ప్రతిభ కనబరిచి రెండు విభాగాల్లోనూ రజత పతకాలను సొంతం చేసుకుంది.

ఫీల్డ్ ఈవెంట్లలో అండర్-10 బాలికల లాంగ్‌జంప్‌లో సాన్విక గౌడ్ కాంస్యం సాధించగా, అండర్-12 లాంగ్‌జంప్‌లో ఎం. అశ్విని రజత పతకం కైవసం చేసుకుంది. అండర్-14 బాలికల 60 మీటర్ల పరుగు పందెంలో సింధం వజ్ర వరుణవి కాంస్య పతకం గెలుచుకుంది.

బాలుర విభాగంలోనూ యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ క్రీడాకారులు మెరిశారు. అండర్-12 బాలుర 300 మీటర్ల పరుగులో సిహెచ్. రితేష్ రజతం సాధించగా, సిహెచ్. జీవన్ కాంస్య పతకాన్ని దక్కించుకున్నాడు.

విద్యార్థుల కఠోర సాధన, క్రమశిక్షణతో పాటు వారి తల్లిదండ్రులు, కోచ్‌లు, పాఠశాల యాజమాన్యం ప్రోత్సాహమే ఈ ఘనతకు కారణమని పాఠశాల వర్గాలు తెలిపాయి. ప్రతిభ చాటి ఆ పతకాలు సాధించిన విద్యార్థులను, పోటీల్లో పాల్గొన్న వారిని యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది. విద్యార్థుల్లో శారీరక దృఢత్వం, క్రీడాస్ఫూర్తి, ఆత్మవిశ్వాసాన్ని నింపుతూ క్రీడల్లో వారిని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు పాఠశాల నిరంతరం కృషి చేస్తుందని పేర్కొంది. ఈ విజయం 'యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ టీం'కు గర్వకారణమని హర్షం వ్యక్తం చేసింది.

ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు ఎన్ ఫోర్సెబుల్ అధికారాలు ఉండాలి

- ఇందుకు రాజ్యాంగ సవరణ జరగాలి
- రాజ్యంగా సవరణ కోసం మనమంతా పోరాడాలి
- ఈ దేశంలో ఉన్న కమిషన్లన్నీ అడ్వయిజరీ బాడీలుగానే మిగిలిపోయాయి
- కంపీటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా, ఎలక్షన్ కమిషన్ కు ఉన్న అధికారాలు ఎస్సీ కమిషన్ కు ఉండాలి
- ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రౌండ్ టేబుల్ సమావేశంలో టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్ : అక్టోబర్ 11 జన తెలంగాణ

ఎస్సీ, ఎస్టీ కమిషన్ సహా దేశంలో ఉన్న అన్ని కమిషన్లకు ఎన్ ఫోర్సెబుల్ అధికారాలు ఉండాలని.. అందుకోసం రాజ్యాంగ సవరణ జరగాల్సిన అవసరముందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కేవలం అడ్వయిరీ బాడీగా ఉన్న కమిషన్ కు రాజకీయ నాయకులు లేదా రిటైర్డ్ జడ్జిలలో ఎవరు ఛైర్మన్ గా ఉన్న ప్రయోజనం ఉండదని అన్నారు. ముందు ఎస్సీ, ఎస్టీ కమిషన్ కు ఎన్ ఫోర్సెబుల్ అధికారాలు వచ్చేలా మనం పోరాటం చేయాలని సూచించారు. స్వాతంత్రం వచ్చి 80 ఏళ్లు గడుస్తున్న ఆ దిశగా ఎవరూ ఆలోచించకపోవడం విచారకరమన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలపై ఒత్తిడి తెచ్చి రాజ్యాంగ సవరణ జరిగేలా చూడాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్లు ఇచ్చిన వందలాది తీర్పులను అసలు అమలు చేయడమే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహారాష్ట్రలో ఓ ఉద్యోగి ప్రమోషన్ కు సంబంధించి ఎస్సీ కమిషన్ ఇచ్చిన తీర్పును హైకోర్టులో సవాల్ చేశారని ఆ కేసులో ఎస్సీ కమిషన్



తీర్పును అమలు చేయాలన్న రూల్ లేదని హైకోర్టు కొట్టివేసిందన్నారు. నేరెళ్ల సంఘటనకు సంబంధించి ఇప్పటికీ ఎస్సీ కమిషన్ రిపోర్ట్ ఇవ్వలేదని.. ఒక వేళ ఇచ్చినా ఆ రిపోర్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలన్న రూల్ లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్లు టూత్ లెస్ టైగర్లు అన్న విధంగా మారిపోయాయని విచారం వ్యక్తం చేశారు.

ఈసీ, సెబీ తరహా చర్యలు చేపట్టే అధికారం ఉండాలి

ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరగాలంటే ఆయా కమిషన్లు చెబితే కచ్చితంగా చర్యలు తీసుకునే విధానం ఉండాలని కవిత అన్నారు. ఎలక్షన్ కమిషన్, కంపీటీషన్ ఆఫ్ ఇండియా, సెబీ లాంటి సంస్థలకు డైరెక్ట్ గా చర్యలు తీసుకునే అధికారాలు ఉన్నాయని గుర్తు చేశారు. అందుకే అక్కడికొచ్చే సమస్యలు వెంటనే పరిష్కారమవుతున్నాయని చెప్పారు. ఎలక్షన్ కమిషన్ కు ఉన్న అధికారాల కారణంగానే దేశంలో 13 కోట్ల మంది ఓట్లు తొలగించిందన్నారు. మన వద్ద మహిళ, చిల్డ్రన్, మానవ హక్కుల కమిషన్లు కూడా అడ్వయిజరీ బాడీలేనన్నారు. అదే అభివృద్ధి చెందిన దేశాల్లో మానవ హక్కుల కమిషన్ కు అన్ని అధికారులుంటాయని చెప్పారు. మన దేశంలో మాత్రం సామాన్యులకు కాకుండా వ్యాపార వేత్తలకు మాత్రమే ప్రత్యేక కమిషన్లు, హక్కులున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సెబీ లాంటి వ్యాపారులకు ఉపయోగపడే సంస్థకు సర్వ అధికారాలు ఇచ్చారని చెప్పారు. ఆ సంస్థలో అంబానీ, అదానీ మనుషులు ఉండటంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ పారిశ్రామిక వేత్తలు ఎవరైనా వస్తే ఎదగనివ్వటం లేదన్నారు.

అధికారంలోకి వచ్చాక ఎస్సీ, ఎస్టీలకు వేర్వేరు కమిషన్లు

తెలంగాణలో ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఒక్కటిగా ఉందని..కానీ ఎస్సీలకు, ఎస్టీలకు వేర్వేరుగా కమిషన్లు ఉండాల్సిన అవసరముందని కవిత చెప్పారు. తాము అధికారంలోకి వచ్చాక ఎస్సీ, ఎస్టీలకు వేర్వేరుగా కమిషన్లను ఏర్పాటు చేస్తామన్నారు. అప్పటి వరకు అందుకోసం పోరాటం చేస్తామని చెప్పారు. కేంద్రంలో, ఉమ్మడి రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలకు వేర్వేరుగా కమిషన్లు ఉండేవని గుర్తు చేశారు. తెలంగాణ వచ్చాక ఎస్సీ, ఎస్టీ కమిషన్ ను వేర్వేరుగా కాకుండా కలిపి ఉంచారన్నారు. ఎస్టీల సమస్యలు వేరైతే, ఎస్సీల సమస్యలు వేరని ఆమె చెప్పారు. వేల ఏళ్లుగా అగ్రకులాల కారణంగా ఎస్సీ లు వివక్ష, దోపిడీ, అత్యాచారాలు, అవమానాలు ఎదుర్కొని ఎంతో అన్యాయానికి గురయ్యారన్నారు. ఎస్టీలు ఎప్పుడు స్వాతంత్రంగా ఉండేవాళ్లని వాళ్ల పోరాటం వేరని చెప్పారు. ప్రజల బాధలు తెలిసిన వ్యక్తులు కమిషన్ చైర్మన్ గా ఉంటేనే ఆయా వర్గాల వారికి న్యాయం జరుగుతుందని తెలిపారు. అన్ని రంగాల్లో ఉన్నట్లుగానే రాజకీయాల్లోనూ కొంతమంది చెడ్డవాళ్లు ఉంటారని.. అంతమాత్రాన మొత్తం వ్యవస్థను తప్పుబట్టటం సరికాదని అన్నారు. ప్రజల అర్థత తెలిసిన వారిని కమిషన్ ఛైర్మన్ గా నియమిస్తే బాగుంటుందన్నారు. దాని కన్నా ముందు ఎన్ ఫోర్సెబుల్ అధికారాల కోసం పోరాటం ముఖ్యమని సూచించారు.

ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పై గందరగోళం సృష్టించి రాజకీయ ప్రయోజనం పొందడమే కాంగ్రెస్ లక్ష్యం.



ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ పై కాంగ్రెస్, సిజెపి ఆందోళనలు సరికాదు..

నకిలీ ఓట్లు, మరణించిన వారి ఓట్లు తొలగించవద్దా...?

బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర

కరీంనగర్ అక్టోబర్ 11 జన తెలంగాణ

కేంద్ర ఎన్నికల సంఘం పారదర్శకంగా నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియపై కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలు అనవసర రాద్ధాంతం చేస్తూ విషప్రచారం చేస్తున్నాయని, ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పై గందరగోళం సృష్టించి రాజకీయ ప్రయోజనం పొందడమే కాంగ్రెస్ ఏకైక లక్ష్యమనిబిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బిజెపి తిమ్మాపూర్ మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధానంగా కాంగ్రెస్ , సిజెపి ప్రతిపక్షాలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం భారత ఎన్నికల సంఘం బిజెపి ప్రభుత్వంపై చేస్తున్న అసత్య ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఓటర్ల జాబితాను పూర్తి పారదర్శకంగా, జవాబుదారీతనంతో నకిలీ ఓట్లను తొలగించి అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే 'ఎస్ ఐ ఆర్' ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సర్ ఫై అనవసర రాద్ధాంతం చేయడమే లక్ష్యంగా వ్యవహారాలు చేస్తున్న కాంగ్రెస్ , సిజెపి వైఖరి పట్ల ఆయన తీవ్రంగా మండిపడ్డారు. నకిలీ ఓట్లు , మరణించిన వారి ఓట్లు తొలగించవద్ద అని ఆయన ప్రశ్నించారు.ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం ఇదేమి ప్రథమం కాదని , భారత ఎన్నికల సంఘం గతంలో 1952, 1957, 1961, 1965--66, 1983--84, 1987--89, 1992--95 2002--2004 లలో ఈ ప్రత్యేక సవరణ ప్రక్రియను నిర్వహించిందని గుర్తు చేశారు.

సుదీర్ఘ విరామం తర్వాత 2025 మరియు 2026 లలో దేశవ్యాప్తంగా వివిధ దశల్లో ఈ సర్ '' సర్వేను చేపట్టిందన్నారు.. అయితేప్రతిపక్ష పార్టీలు ఓటర్లలో గందరగోళం సృష్టించి ఓటు బ్యాంకు రాజకీయం చేయాలని చూస్తున్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను తయారు చేసేందుకు చేపట్టిన ఈ ప్రక్రియను రాజకీయం చేయడం సరికాదన్నారు. బిజెపి ఓట్ చోరీ చేస్తుందని మాట్లాడుతున్న కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ కాంగ్రెస్ ఓట్ చోరీ తోనే గెలిచి 50 ఏళ్లు దేశాన్ని పాలించిందా..? అనే విషయాన్ని స్పష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలను గందరగోళానికి గురిచేసి రాజకీయ లబ్ధి పొందాలని ఏకైక ఎజెండాతో కాంగ్రెస్ దేశ వ్యతిరేక శక్తులతో కలిసి పనిచేస్తుందని ఆయన ఆరోపించారు. పూర్తి పారదర్శకతతో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై , చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ పై కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలంతా గ్రహించాల్సిన అవసరం ఉందన్నారు. ఢిల్లీ కేంద్రంగా ఆందోళనలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ, సిజేపీలు ఈ విషయంలో చేస్తున్న తప్పుదు ప్రచారాలను, వైఖరిని విడనాడాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బిజెపి మండలాధ్యక్షులు చింతం శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి, ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, ఓదెలు,బుర్ర శ్రీనివాస్ గౌడ్ మధుకర్ రెడ్డి , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

బీ=ఆ పార్టీలోకి భారీ చేరికలు - నల్లగండ్ల గ్రామానికి చెందిన 100 మంది యువత బీ=ఆ లో చేరిక

శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ ఊపు వచ్చింది. ఈరోజు గచ్చిబౌలి డివిజన్ బీ=ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నల్లగండ్ల డివిజన్, నల్లగండ్ల గ్రామానికి చెందిన సుమారు 100 మంది యువత ఘనంగా బీ=ఆ పార్టీలో చేరారు.

ఈ చేరికల కార్యక్రమం శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా గారి సమక్షంలో, నల్లగండ్ల డివిజన్ సీనియర్ నాయకులు రాగం జంగయ్య యాదవ్ రాగం హరి శంకర్ యాదవ్ గారి ఆధ్వర్యంలో అత్యంత ఉత్సాహంగా జరిగింది.

ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ "కేసీఆర్ గారి నాయకత్వంలో, కేటీఆర్ గారి యువతకు ఇస్తున్న ప్రోత్సాహంతో నల్లగండ్ల గ్రామ యువత స్వచ్ఛందంగా బీ=ఆ పార్టీలో చేరడం సంతోషంగా ఉంది. యువత శక్తి పార్టీకి మరింత బలం చేకూరుస్తుంది. వారికి పార్టీలో సముచిత గౌరవం, ప్రాధాన్యత కల్పిస్తాము" అని హామీ ఇచ్చారు. అనంతరం పార్టీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.



పార్టీలో చేరిన యువత మాట్లాడుతూ సాయిబాబా గారి నాయకత్వంలో, రాగం జంగయ్య యాదవ్ గారి సహకారంతో నల్లగండ్ల అభివృద్ధి కోసం పని చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నల్లగండ్ల డివిజన్ సీనియర్ నాయకులు చెన్నం రాజు గారు, భిక్షపతి యాదవ్ గారు, శంకరి రాజు ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్, సాయికుమార్, కిషోర్, సాయి శివ, విలాష్, మహేష్, విజయ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
సోమవారం అక్టోబర్ 12, 2026

కనుకుర్తి లో అట్టహాసంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలు

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో దామరగిద్ద మండలం కానుకుర్తి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అండర్ 14 రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలను నారాయణపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వార్ల విజయకుమార్,స్థానిక సర్పంచ్ ఎన్. నారాయణ,. దామరగిద్ద మండల విద్యాధికారి సురేష్,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ లు ప్రారంభించారు.
ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ వార్ల విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలను కానుకుర్తి గ్రామంలో నిర్వహించడం ఆనందించదగ్గ విషయం రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన క్రీడాకారులకు కానుకుర్తిగ్రామంలో అన్ని వసతులు కల్పించారని ఏవైనా చిన్నచిన్న లోటుపాట్లు ఉన్న స్థానిక ఆర్గనైజర్లను సంప్రదించాలని కోరారు,వ్యాయమ ఉపాధ్యాయులు ఈ పోటీలను సమర్థవంతంగా నిర్వహించి మన జిల్లాకు మంచిపేరు తీసుకొనిరావలని కోరారు.
ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడల అధికారి వెంకటేష్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో క్రీడలలో యువకులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యం తో పోటీలను



ఇక్కడ నిర్వహించడానికి అందరం ముందుకు వచ్చాం అని అన్నారు.
స్థానిక సర్పంచ్ నారాయణ మాట్లాడుతూ మా గ్రామంలో రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించాలని ఉపాధ్యాయులు తెలిపినప్పుసు నేను అన్ని విధాలా సహకారం అందిస్తామని నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి సహకారం,మాజీ డీసీసీ అధ్యక్షులు శివకుమార్ రెడ్డి గారి తోడ్పాటుతో ఈ పోటీలు విజయవంతంగా నిర్మావహిస్తామని తెలిపారు.
స్థానిక కానుకుర్తి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ మాట్లాడుతూ రెజ్లింగ్ పోటీలో పాల్గొనే క్రీడాకారులు క్రీడాస్ఫూర్తి ప్రదర్శించాలని



గెలుపోటములు సమానంగా స్వీకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నర్సిములు, ఎస్ జి ఎఫ్ జిల్లా సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి,పిఆర్టియు జిల్లా అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ యశోద,పేట సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటప్ప,సెక్రెటరీ బాలరాజు,వ్యాయమ ఉపాధ్యాయులు నర్సిములు, రత్నయ్య రామకృష్ణ రెడ్డి,రవి కుమార్,సాయినాథ్,శ్రీనివాస్,అనంత్ సేన,రాజశేఖర్, నర్సింహా,పర్వీన్
బేగం,వేణుగోపాల్,కృష్ణవేణి,నర్సింహారెడ్డి,రాజేష్ లు పాల్గొన్నారు.

రామప్పకు ముప్పు తెచ్చే బొగ్గు గనులు వద్దు!

రామప్ప దేవాలయం, చెరువును కాపాడాలి
మైనింగ్ ప్రతిపాదనలను విరమించుకోవాలి: బీఆర్ఎస్ నాయకుడు భూక్య జంపన్న

యునెస్కో ప్రపంచ వారసత్వ గుర్తింపు పొందిన చారిత్రక రామప్ప దేవాలయంతో పాటు రామప్ప చెరువుకు ముప్పు కలిగించే అవకాశం ఉన్న బొగ్గు గనుల ఏర్పాటును వ్యతిరేకిస్తున్నామని బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకుడు భూక్య జంపన్న అన్నారు. రామప్ప పరిసర ప్రాంతాల్లో బొగ్గు గనుల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.
కాకతీయుల అద్భుత శిల్పకళా వైభవానికి ప్రతీకగా నిలిచిన రామప్ప దేవాలయం తెలంగాణ రాష్ట్రానికే



గర్వకారణమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఈ చారిత్రక సంపదను కాపాడుకోవడం అందరి బాధ్యత అన్నారు. దేవాలయంతో పాటు రామప్ప చెరువు కూడా చారిత్రక, పర్యావరణ పరంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన ప్రాంతమని తెలిపారు.
బొగ్గు గనుల తవ్వకాలు, బ్లాస్టింగ్ కార్యకలాపాలు చేపడితే దేవాలయ నిర్మాణ భద్రత, చెరువు నీటి వనరులు, భూగర్భ జలాలు, పర్యావరణంపై ఎలాంటి ప్రభావం పడుతుందో ముందుగానే శాస్త్రీయంగా అధ్యయనం చేయాలని కోరారు. చారిత్రక కట్టడాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవడం అత్యంత అవసరమన్నారు.
మైనింగ్ పనులు ఇంకా ప్రారంభం కాలేదని, ప్రతిపాదనల దశలోనే ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించి ప్రజల ఆందోళనలను పరిగణనలోకి తీసుకోవాలని జంపన్న సూచించారు. నష్టం జరిగిన తర్వాత నివారణ చర్యలు చేపట్టడం కంటే, ముందుగానే ప్రమాదాలకు తావులేకుండా నిర్ణయాలు తీసుకోవడం మేలన్నారు.
తాత్కాలిక ఆర్థిక ప్రయోజనాల కోసం ప్రపంచ వారసత్వ సంపదను ప్రమాదంలోకి నెట్టకూడదని స్పష్టం చేశారు. పర్యావరణ, చారిత్రక వారసత్వ పరిరక్షణపై సమగ్ర అధ్యయనం చేయడంతో పాటు ప్రజలు, పర్యావరణవేత్తలు, చరిత్రకారుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.
“రామప్పకు, రామప్ప చెరువుకు ముప్పు తెచ్చే బొగ్గు గనులు వద్దు. మైనింగ్ ప్రతిపాదనలను విరమించుకుని ప్రపంచ వారసత్వ సంపదను భావితరాలకు సురక్షితంగా అందించాలి” అని భూక్య జంపన్న డిమాండ్ చేశారు.

పేద గిరిజన విద్యార్థిని చదువుకు కేటీఆర్ భరోసా

శృతికి రూ.50 వేల ఆర్థిక సాయం అందించిన లక్ష్మణ్‌బాబు
చదువుకు ఎలాంటి ఆటంకం రానివ్వం.. ధైర్యంగా ముందుకు సాగు: కేటీఆర్

పేదరికం కారణంగా ఉన్నత విద్యకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న గిరిజన విద్యార్థిని పెనుక శృతికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) అండగా నిలిచారు. ఆమె విద్యాభ్యాసానికి భరోసా కల్పిస్తూ, తన ఆదేశాల మేరకు ములుగు జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు ద్వారా రూ.50 వేల ఆర్థిక సాయం అందించారు.
ములుగు జిల్లా తాడ్వాయి మండలం వీరాపూర్ గ్రామానికి చెందిన పెనుక విశ్వనాథం కుమార్తె శృతి వ్యవసాయ కుటుంబంలో పేదరికాన్ని ఎదుర్కొంటూ చదువులో ముందుకు సాగుతోంది. కొడంగల్ అగ్రికల్చరల్ కాలేజీలో బీఎస్సీ కోర్సులో సీటు సాధించినప్పటికీ, కుటుంబ ఆర్థిక



పరిస్థితుల కారణంగా ఫీజులు చెల్లించడం కష్టంగా మారింది. ఈ నేపథ్యంలో తన చదువుకు సాయం చేయాలని ఆమె ఎక్స్ (�శ) వేదికగా చేసిన విజ్ఞప్తికి కేటీఆర్ స్పందించారు.
కేటీఆర్ సూచన మేరకు లక్ష్మణ్‌బాబు శృతి కుటుంబాన్ని స్వయంగా కలిసి రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం శృతితో కేటీఆర్ ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పారు. చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థాయికి ఎదగాలని, భవిష్యత్తులో తనలాగే ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పేద విద్యార్థులకు సాయం



చేయాలని ప్రోత్సహించారు.
ఈ సందర్భంగా శృతి తల్లిదండ్రులు తమ కుమార్తె చదువుకు అండగా నిలిచిన కేటీఆర్, లక్ష్మణ్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. పేద విద్యార్థుల విద్యకు సహకారం అందించడం సామాజిక బాధ్యతలో భాగమని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం సర్పంచ్ కాకులమర్రి శ్రీలత, తాడ్వాయి మండల అధ్యక్షుడు దండుగల మల్లయ్య, కాకులమర్రి ప్రదీప్‌రావు, తుమ్మ మల్లారెడ్డి, కూనూరు అశోక్‌గౌడ్, తాడూరి రఘు, ఎండీ ఖాజా పాషా, కర్ర రవీందర్, పులుసం పురుషోత్తం, దన్నపునేని కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ వేడుకలు

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను పురస్కరించుకుని అంబర్ నగర్‌లో మహిళలు ఘనంగా సంబరాలు నిర్వహించారు. మంద భవాని జగన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని, సంప్రదాయబద్ధంగా బతుకమ్మ పండుగను జరుపుకున్నారు. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన









బతుకమ్మలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు బతుకమ్మల చుట్టూ చేరి, బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయత, ఐక్యత, సంప్రదాయ వైభవాన్ని చాటిచెప్పేలా ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి. ఈ సందర్భంగా మహిళలు ఒకరికొకరు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ వేడుకల్లో పాల్గొన్నారు. అంబర్ నగర్‌లో పండుగ సందడి నెలకొనగా, మహిళల ఆనందోత్సాహాలతో కార్యక్రమం ఆహ్లాదకరంగా సాగింది.
ఈ కార్యక్రమంలో మంద రాజేశ్వరి, రాజమణి, పావని, మంగ, రాజమణి, వేముల శ్వేత, లాలు, గాయత్రి, మమత, భాయ్, సుధారాణి, స్నేహిత, వేముల అశ్విత కలమ్మ లక్ష్మి కావ్య పారిజాత లలిత అనిత జయంతి శ్రావ్య స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

జై బజరంగ్‌దల్ యూత్ అసోసియేషన్ నవరాత్రి ఉత్సవాల్లో ఘనంగా హోమం, అన్నదానం.. భక్తుల కోసం బంపర్ లక్కీ డ్రా!

బుజ్జినగర్ నవరల బస్తి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని జై భజరంగ్‌దళ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరాహి కన్స్ట్రక్షన్స్ సాయి కృష్ణ గారి నేతృత్వంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.
ఈ సందర్భంగా ప్రతిరోజూ ఉదయం 4 గంటలకు హోమం కార్యక్రమం నిర్వహిస్తుండగా, భక్తుల కోసం ప్రతిరోజూ అన్నదాన కార్యక్రమాన్ని సైతం ఘనంగా చేపడుతున్నారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు.
భక్తుల కోసం బంపర్ లక్కీ డ్రా!
నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తుల కోసం ప్రత్యేకంగా బంపర్ లక్కీ డ్రా నిర్వహిస్తున్నారు. కేవలం ?100 టోకెన్ తీసుకున్న వారికి (బూర్గమాన్ బైక్) గెలుచుకునే అవకాశం కల్పిస్తున్నారు. లక్కీ డ్రాలో విజేతగా నిలిచిన వారికి (బూర్గమాన్ బైక్) బహుమతిగా అందజేస్తారు.
భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని లక్కీ డ్రాలో పాల్గొని తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు.



లలిత కళా తోరణంలో అటుకుల బతుకమ్మ వేడుకలు



హైదరాబాద్, అక్టోబర్ 11, జన తెలంగాణ
తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని లలిత కళా తోరణంలో అక్టోబర్ 11, 2026న అటుకుల బతుకమ్మ వేడుకలను సంప్రదాయబద్ధంగా, ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక వారసత్వం, పుష్ప సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు.
తెలంగాణకు ప్రతిష్టాత్మకమైన పుష్ప పండుగ అయిన బతుకమ్మ విశిష్టతను ఈ వేడుకలు చాటిచెప్పాయి. బతుకమ్మ తెలంగాణ సమృద్ధమైన సాంస్కృతిక సంప్రదాయాలకు, మహిళా శక్తికి, ప్రజలకు--ప్రకృతికి మధ్య ఉన్న అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుంది.
ఈ సందర్భంగా తెలంగాణ సంప్రదాయ కళారూపాలను ప్రతిబింబించే పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కళాకారులు ప్రదర్శించిన మనోహరమైన కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రేక్షకులను అలరించింది. నృత్యంలోని హావభావాలు, సొగసైన కదలికలు భారతీయ శాస్త్రీయ నృత్య సంప్రదాయ వైభవాన్ని ప్రతిబింబించాయి. అదేవిధంగా సంప్రదాయ డప్పుల ప్రదర్శనలు వేడుకలకు మరింత ఉత్సాహాన్ని, పండుగ శోభను తీసుకొచ్చాయి.
అటుకుల బతుకమ్మ వేడుకలు తెలంగాణకు చెందిన స్థానిక సంప్రదాయాలు, జానపద కళలు, శాస్త్రీయ నృత్యాలు మరియు సాంస్కృతిక గుర్తింపును ప్రోత్సహించేందుకు ఒక వేదికగా నిలిచాయి. ఇటువంటి కార్యక్రమాల ద్వారా రాష్ట్ర సమృద్ధమైన అమూర్త సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడం, ప్రోత్సహించడం, అలాగే తెలంగాణ వైభవమైన పండుగలను పర్యాటకులు, ప్రజలకు పరిచయం చేయడం తెలంగాణ పర్యాటక శాఖ లక్ష్యంగా పెట్టుకుంది.

పద్మనగర్‌లో టీటీడీ ఆలయ నిర్మాణానికి అడుగులు!

అక్టోబర్ 17న నిర్మాణ పనులు ప్రారంభం
టీటీడీ అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించిన మాజీ మంత్రి గంగుల కమలాకర్
పది ఎకరాల విస్తీర్ణంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం.. తిరుమల ఆలయాన్ని తలపించేలా రూపకల్పన



కరీంనగర్ అక్టోబర్ 11 జన తెలంగాణ
నగరంలోని పద్మనగర్‌లో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో నిర్మించనున్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి మార్గం సుగమమైంది. ఆలయ నిర్మాణ పనులను ఈ నెల 17న ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఆయన టీటీడీ అధికారులతో కలిసి ఆలయ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. నిర్మాణ పనుల ప్రారంభానికి సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లు, ఆలయ నమూనాలు, ఇతర అంశాలపై అధికారులతో చర్చించారు.కేసీఆర్ సహకారంతో టీటీడీ అనుమతులుకరీంనగర్‌లో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించాలనే సంకల్పంతో గతంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌తో చర్చించి టీటీడీ అనుమతులు పొందినట్లు గంగుల కమలాకర్ వివరించారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో కవిరి భాస్కర్‌రావు, వినోద్‌కుమార్, దామోదర్‌రావులతో కలిసి తిరుమలకు వెళ్లి టీటీడీ అధికారులతో చర్చలు జరిపినట్లు గుర్తుచేశారు. వారి సహకారంతో ఆలయ నిర్మాణానికి అనుమతులు సాధించినట్లు పేర్కొన్నారు.టీటీడీ పేరిట పది ఎకరాల భూమి రిజిస్ట్రేషన్‌కరీంనగర్ నగరంలోని పద్మనగర్‌లో ఆలయ నిర్మాణం కోసం పది ఎకరాల భూమిని టీటీడీ పేరిట రిజిస్ట్రేషన్ చేసినట్లు గంగుల కమలాకర్ తెలిపారు. భూమికి సంబంధించి వివిధ దశల్లో ఎదురైన అడ్డంకులను అధిగమించి ఆలయ నిర్మాణానికి అవసరమైన ప్రక్రియను ముందుకు తీసుకెళ్లినట్లు వివరించారు. 2023 మే 31న ఆలయ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించామని, ఆ సందర్భంగా హోమాలు, ప్రత్యేక పూజలు చేపట్టినట్లు చెప్పారు. ఆలయ నిర్మాణం కోసం మూలవిరాట్టుకు సంబంధించిన ఏర్పాట్లు కూడా చేసినట్లు వెల్లడించారు.ఎన్నికలతో నిలిచిన పనులు.. ఇప్పుడు ముందడుగుభూమిపూజ అనంతరం ఆలయ నిర్మాణానికి సంబంధించిన టెండర్ల ప్రక్రియ చేపట్టినప్పటికీ, ఎన్నికల నేపథ్యంలో పనులు ఆశించిన వేగంతో ముందుకు సాగలేదని గంగుల కమలాకర్ వివరించినట్లు తెలిపారు. ప్రస్తుతం నిర్మాణ పనులు ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తవుతున్నాయని పేర్కొన్నారు. అక్టోబర్ 17న మూల నక్షత్రాన్ని పురస్కరించుకుని ఉదయం తొమ్మిది గంటలలోపు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు వెల్లడించారు.తిరుమల ఆలయాన్ని తలపించేలా రూపకల్పనపద్మనగర్‌లో నిర్మించనున్న ఆలయానికి సంబంధించిన నమూనాలు ఆకర్షణీయంగా రూపొందించినట్లు గంగుల కమలాకర్ తెలిపారు. తిరుమల ఆలయాన్ని తలపించేలా ప్రధాన ద్వారం ఉండటంతో పాటు గర్భాలయం, అర్థమండపం, ముఖమండపం, గరుడాళ్వార్ తదితర నిర్మాణాలతో ఆలయాన్ని తీర్చిదిద్దనున్నట్లు వివరించారు. సంప్రదాయబద్ధమైన నిర్మాణ శైలిలో స్వామివారి ఆలయాన్ని నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు.కరీంనగర్ భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంనగరంలో టీటీడీ ఆధ్వర్యంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం నిర్మాణం చేపట్టడం సంతోషకరమైన విషయమని గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ఆలయ నిర్మాణం పూర్తయితే కరీంనగర్ నగరంతో పాటు పరిసర ప్రాంతాల భక్తులకు స్వామివారిని దర్శించుకునే అవకాశం మరింత చేరువవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆలయ నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం విజయదశమి ప్రారంభం సందర్భంగా ప్రత్యేక అద్భుత అన్నదానం

●ఆర్కే హెల్పింగ్ హాండ్స్ ఎన్.ఆర్.ఐ, కువైట్ వారి బృందం



భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్ద ఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఆర్కే హెల్పింగ్ హాండ్స్(ఎన్.ఆర్.ఐ) కువైట్ వారి బృందం అద్భుతమైన ప్రత్యేకమైన మహా అన్నసంతర్పణం ఏర్పాటు చేసి అందరి ఆకలి తీర్చారు 11/10/2026 న విజయదశమి ప్రారంభం సందర్భంగా మూడు పూటలా అన్నసంతర్పణం ఆదివారం స్పెషల్ అన్నదాన కార్యక్రమం జరిపించారు ఆశ్రమం బృందం ప్రత్యేకంగా తెలిపారు గత ఐదు సంవత్సరముల నుండి ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమంలో ఒక భాగమై నిత్య అన్నదాత గా మొదట గా పేరు లికింపబడిన ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం విజయదశమి ప్రారంభం సందర్భంగా అద్భుతమైన మహోన్నతమైన ప్రత్యేక అన్న సంతర్పణం మూడు పూటలా జరిపించి గొప్ప మానవత్వం చాటుకున్న ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం వర్కింగ్ మేనేజర్ దట్టం రఘురామయ్య పత్రికా రంగానికి తెలిపారు దారిన వెళ్లే బాటసారిలు దారిన వెళ్లే చిరు వ్యాపారులు చుటుపక్క ప్రాంతాల వారు ఆకలి తీర్చుకోవాలి అనుకున్న ప్రతి ఒక్కరు జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం అన్న సంతర్పణము లో పాల్గొని అందరూ ఆకలి తీర్చుకునే గొప్ప అవకాశాన్ని జీవనజ్యోతి ఆనంద నిలయ బృందం ప్రత్యేకంగా కల్పించారు ఆకలి తీర్చుకున్న వారు తెలిపారు.

మొగల్తూరులో ప్రారంభమైన దేవీ నవరాత్రులు

●తొమ్మిది రకాల బహుమతులతో ప్రత్యేక ఆకర్షణ

●టోకెన్ ప్రారంభ ధర రూ.100



మొగల్తూరు మండలంలో దేవీ నవరాత్రుల సందడి ప్రారంభమైంది. నవరాత్రుల సందర్భంగా భక్తులను ఆకట్టుకునేలా నిర్వాహక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. దేవీ నవరాత్రులలో భాగంగా 9 రకాల బహుమతులను అందుబాటులోకి తీసుకురావడం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ప్రతి ఎట లాగానే మొదటి బహుమతిగా యూనికార్న్ బండి, రెండో బహుమతిగా గోద్రెజ్ ఫ్రిడ్జ్, మూడవ బహుమతిగా వాషింగ్ మిషన్, నాలుగో బహుమతిగా 32 ఇంచుల టీవీ, ఐదవ బహుమతిగా సైకిల్, ఆరవ బహుమతిగా హోమ్ థియేటర్, ఏడవ బహుమతిగా స్టాండ్ ఫ్యాన్, ఎనిమిదవ బహుమతిగా గ్రైండర్, తొమ్మిదవ బహుమతిగా మిక్సీ ప్రకటించారు. టోకెన్ ప్రారంభ ధర రూ.100గా నిర్ణయించారు. ఈ టోకెన్లు ఆలయ కమిటీ సభ్యుల దగ్గర అందుబాటులో ఉంటాయని భక్తులు వినియోగించుకోవాలని కోరారు. నవరాత్రులు తొమ్మిది రోజులు టోకెన్ పంపిణీ యధావిధిగా కొనసాగుతుందని తెలిపారు. నవరాత్రుల సందర్భంగా భక్తులు, స్థానిక ప్రజలు ఉత్సవాల్లో పాల్గొనేలా నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. కమిటీ సభ్యుల సమన్వయంతో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నారు.

నిర్వాహక్ దళ్ సభ్యునిగా చిక్కాల వాసుకు అవకాశం

●ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్‌కు కృతజ్ఞతలు తెలిపిన చిక్కాల వాసు



స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నరసాపురం నియోజకవర్గం నుంచి నిర్వాహక్ దళ్ సభ్యునిగా చిక్కాల వాసుకు అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిన చిక్కాల వాసు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించినందుకు ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు, బాధ్యతలు అప్పగించినా అంతఃకరణ శుద్ధితో, అంకితభావంతో నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నానని చిక్కాల వాసు తెలిపారు.

పల్నాడు జిల్లా జడ్పీ చైర్మన్ గా శివారెడ్డి కి అవకాశం కల్పించాలి : రొండి ఆంజినేయులు





మాచర్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కుర్రి పున్నారెడ్డి కుమారుడు, సౌమ్యుడు, అందరి కష్ట సుఖాలను సంయమనంతో పరిష్కరించే వాడు కుర్రి శివారెడ్డి కి అధిష్ఠానం పల్నాడు జిల్లా జడ్పీ చైర్మన్ గా అవకాశం కల్పించాలని వెల్దుర్తి మండల క్లస్టర్ ఇంఛార్జ్ రొండి ఆంజినేయులు (ఎంఏ, ఎల్ఎల్ బి) కోరారు.

జనసేన కోఆర్డినేషన్ సభ్యుడిగా గుడిసె శివకృష్ణ

గోపాలపురం నియోజకవర్గ స్థానిక సంస్థల ఎన్నికల కోఆర్డినేషన్ నిర్వాహక దళ్ సభ్యుడిగా జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు గుడిసె శివకృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్ఠానం నుంచి అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి.నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థుల గెలుపునకు తన వంతు కృషి చేస్తానని శివకృష్ణ తెలిపారు. తనకు ఈ బాధ్యత అప్పగించిన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు, నియోజకవర్గ నేతలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.



ఘనంగా దేవి శరన్నవరాత్ర మహోత్సవములు



మండల కేంద్రంలోని విరాట్ నగర్ లో గల శ్రీ ఆనంద ఆశ్రమంలో దసరా మహోత్సవంలో భాగంగా ఆనంద ఆశ్రమంలో మొదటి రోజు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా శ్రీ ఈశ్వరి మహదేవి దర్శనమిచ్చారు ఉదయం 6 గంటల నుండి అమ్మవారికి పంచామృత అభిషేకాలు ప్రత్యేక అలంకరణ చేసి అమ్మవారికి అష్టోత్తర శతనామావళి సహస్రనామార్చన సామూహిక కుంకుమ పూజ నిర్వహించి పంచభక్ష పరమాణాలు నైవేద్యంగా సమర్పించి మహిళలచే సామూహిక హారతులు ఇచ్చారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు వచ్చిన భక్తులకు ఆశ్రమ అర్చకులు మణి బాబు శర్మ తీర్థ ప్రసాదములు అంద చేశారు ఉభయ దాతలు దొనకొండ వాస్తవ్యులు సముద్రాల ఓబులు రేణుక దంపతులు వచ్చిన భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు రెండవ రోజు వేద గాయత్రీ దేవిగా శ్రీ ఈశ్వరీమహాదేవి దర్శనమిస్తుందని శ్రీ భైరవానంద స్వామి తెలియజేశారు

ద్వారకాతిరుమలలో రూ.42 లక్షల సీసీ రోడ్లకు శంకుస్థాపన



గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రత్యేక కృషితో ద్వారకాతిరుమల గ్రామ పంచాయతీలో మంజూరైన రూ.42 లక్షల సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఎన్డీఏ కూటమి నాయకులు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వాణిజ్య అధ్యక్షుడు ఇమ్మడి రత్నాజీ, మండల ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్,మండల యువ నాయకుడు మొగతడకల ఓంప్రకాష్, మండల జనసేన అధ్యక్షుడు దాకారపు నరసింహమూర్తి,గ్రామ పార్టీ అధ్యక్షుడు పాకనాటి శేషుబాబు, గ్రామ ఉపాధ్యక్షుడు గువ్వల మావుళ్ళు రావు, గ్రామ జనసేన అధ్యక్షుడు కోట అంజిబాబు, గోరంట్ల చంద్రం, వీర మహిళ మానుబోలు అరుణ, బొండాడ సత్తిబాబు, కొయ్య శివకుమార్, కోపల్లి గోపి, బొండాడ స్వామి, కొల్లి సుభాష్ స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ జర ఆలోచించండి : ఆలేటి వాసు



ఎమ్మెల్యే కొడుకు మళ్లీ ఎమ్మెల్యే అవుతాడు, ఎంపీ కొడుకు మళ్లీ ఎంపీ అవుతాడు, చివరికి సర్పంచ్ కొడుకు కూడా మళ్లీ సర్పంచ్ అవుతాడు. కానీ ఓటు వేసే ఓటరు కొడుకు మాత్రం మళ్ళీ ఓటరు గానే మిగిలిపోతున్నాడు. ఇదెక్కడి న్యాయం.. ఈ సంస్కృతి మారాలని పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని చెన్నకేశవ కాలనీ 6వ వార్డు ఇంఛార్జ్ ఆలేటి వాసు అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఒక్కరూ జర ఆలోచించండి అని కోరారు.

శ్రీ వేంకటేశ్వరుని దర్శనానికి పోటెత్తిన భక్తకోటి...



మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు ఆదివారం వేలాది మంది భక్తులు బారులు తీరి పోటెత్తారు. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తి ప్రపత్తులతో తీర్చుకున్నారు. దూరప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో జరిగిందని నిర్వాహకులు తెలిపారు. తొలుత స్వామివారికి విశేషాభిషాకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు. వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాల్ని స్వీకరించారన్నారు. ఎండల్లో భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా వేడిమి నుంచి కాపాడేందుకు క్యూలైనుల్లో అడుగడుగునా తాగునీరు వంటివి ఏర్పాటు చేశారు.

వైభవోపేతంగా శ్రీ వేంకటేశ్వరుని ఊంజల సేవ...



భూ సమేత శ్రీ వేంకటేశ్వరాలయంలో స్వామివార్ల ఉత్సవ మూర్తులకు మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఆలయ పండితులు వేద మంత్రోచ్చరణ నడుమ ఊంజల సేవను వైభవోపేతంగా చేపట్టారు. అనంతరం ప్రత్యేక పూజల్ని నిర్వహించారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు తదితరులు ఉన్నారు.

వైభవోపేతంగా శ్రీ వేంకటేశ్వరుని ఊంజల సేవ...



సుబ్రహ్మణ్యం. అక్టోబర్.11.

భూ సమేత శ్రీ వేంకటేశ్వరాలయంలో స్వామివార్ల ఉత్సవ మూర్తులకు మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఆలయ పండితులు వేద మంత్రోచ్చరణ నడుమ ఊంజల సేవను వైభవోపేతంగా చేపట్టారు. అనంతరం ప్రత్యేక పూజల్ని నిర్వహించారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు తదితరులు ఉన్నారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

నెల్లూరుని దేశంలోనే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతాం: మంత్రి నారాయణ

- 237 కోట్లతో నగర నయా లుక్.. శరవేగంగా అభివృద్ధి పనులు
- గత పాలకుల నిర్లక్ష్యంపై మంత్రి నారాయణ ధ్వజం
- 2027 జూన్ 12 నాటికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి





నెల్లూరు సిటీ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయి. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర మంత్రి నారాయణ.. పాఠశాలల ఆధునీకరణ, రోడ్ల నిర్మాణం, తాగునీటి ప్రాజెక్టులపై కీలక ప్రకటనలు చేశారు. 2027 జూన్ నాటికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేసి, నెల్లూరును దోమలు లేని నగరంగా మారుస్తామని స్పష్టం చేశారు. 15వ డివిజన్ పరిధిలోని సర్వేపల్లి కాలువ కట్టపై 60 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు రాష్ట్ర మంత్రి నారాయణ శంకుస్థాపన చేశారు. అనంతరం 51వ డివిజన్ సుబేదారుపేటలో ఆధునిక హంగులతో నిర్మించనున్న పాఠశాల భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. బాజీ తోటలోని ప్రైమరీ స్కూల్‌ను స్వయంగా పరిశీలించిన మంత్రి, విద్యార్థుల సౌకర్యార్థం అదనపు భవనాలను తక్షణమే నిర్మించాలని అధికారులనుస్ర్త. మంత్రి పర్యటన సందర్భంగా స్థానికులు, కూటమి నాయకులు ఆయనకు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూగత ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా గాలికి వదిలేసిందని విమర్శించారు. 'నాడు-నేడు' పేరుతో అరకొర పనులు చేసి వదిలేశారని మండిపడ్డారు. నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. తొలివిడతలో 23 స్కూళ్లను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. భారతదేశంలోనే నెల్లూరు నగరాన్ని ఒక రోల్ మోడల్‌గా నిలుపుతామన్నారు. పాఠశాలల ఆధునీకరణకు సహకరిస్తున్న దాతలకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.నగరంలో రోడ్ల మరమ్మతులు, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించామన్న మంత్రి, హ్యామ్ ప్రాజెక్ట్ కింద నెల్లూరు అభివృద్ధికి ముఖ్యమంత్రి 237 కోట్ల రూపాయలను మంజూరు చేశారని తెలిపారు. ఈ నిధులతో రోడ్లు, పార్కులు, సెంట్రల్ డివైడర్లు, ఐలాండ్ల అభివృద్ధి పనులతో పాటు బ్యూటిఫికేషన్ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. యూజీడీ, తాగునీటి సరఫరా, డ్రైన్లు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని.. 2027 జూన్ 12 నాటికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తిగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. నెల్లూరును దోమలు లేని నగరంగా తీర్చిదిద్దడమే కాకుండా, ప్రతి ఇంటికీ మంచినీటి కుళాయి కనెక్షన్ అందిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మేయర్ దేవరకొండ సుజాత,డిఈఓ బాలాజీ రావు,ఈఓ తిరుపాల్,ఎస్ఈ జానీ,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ,మాజీ జెడ్పిటిసి విజేతా రెడ్డి,నగరపార్టీ అధ్యక్షులు మామిడాల మధు,రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు,డివిజన్ టీడీపీ నాయకులు పెంచల్ చౌదరి,అంచూరి శ్రీనివాసులు నాయుడు,కమతం ప్రశాంత్ కుమార్,క్లస్టర్ జోసెఫ్,స్థానిక జనసేన నేత సనత్,కూటమి నాయకులు పాల్గొన్నారు.

శ్రీదుర్గాలక్ష్మీ అమ్మవారి ఆలయ పునఃనిర్మాణానికి రూ 11 లక్షల విరాళం

- త్వరలోనే దాతల సహకారంతో శ్రీదుర్గాలక్ష్మీ అమ్మవారి గుడి పునర్నిర్మాణం
- ఎమ్మెల్యే అంజిబాబు, కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ





భీమవరం డిఎన్నార్ కళాశాల రోడ్డులోని శ్రీదుర్గాలక్ష్మీ అమ్మవారి గుడి పునఃనిర్మాణానికి భక్తిభావంతో దాతలు ముందుకు రావాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. ఓఎన్ జిసి ఉద్యోగి బాదం శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులు ఆలయ పునఃనిర్మాణం నిమిత్తం రూ 10 లక్షల విరాళాన్ని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పెన్మెత్స రమేష్ రాజు, కార్యదర్శి భీమాల శ్రీరామూర్తిలకు అందించారు. అదే విధంగా పట్టణానికి చెందిన వడ్డీ సుబ్బారావు వారి కుమారుడు శ్రీకాంత్ రూ 1,00,116 లను ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా అందించారు. ఆలయ అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అద్వితీయమని, సుమారు రూ 4 కోట్లతో శ్రీదుర్గాలక్ష్మీ అమ్మవారి ఆలయాన్ని పునర్నిర్మాణం చేస్తున్నామన్నారు. భక్తులు దాతల సహకారంతో ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మాజీ కోశాధికారి మెంటే పార్థసారధి, రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, పొత్తూరి బాపిరాజు, ఎఎంసి వైస్ చైర్మన్ బండి రమేష్, పళ్ళ ఏసుబాబు, కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు, కలిదిండి వినోద్ వర్మ, యలమంచిలి శ్రీనివాస్, కారుమూరి సత్యనారాయణ మూర్తి, నాని, ఆకుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

:కొండలమ్మ శరన్నవరాత్రి మహోత్సవాలకు కలశ స్థాపన చేసిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే రాము....
- అమ్మవారి దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి....
- గుడివాడ, రాష్ట్ర అభివృద్ధిలో అమ్మవారి కరుణాకటాక్షాలు ఉండాలి....
- ప్రజలందరూ నవరాత్రి వేడుకలను భక్తిశ్రద్ధల నడుమ సంతోషంగా జరుపుకోవాలి...
- సీజీఎఫ్ నిధులతో నిర్మించిన కాలక్షేప మండప భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాము...



కృష్ణాజిల్లాలో ప్రసిద్ధి చెందిన గుడ్లవల్లేరు మండలం వేమవరం గ్రామంలోని శ్రీ కొండాలమ్మ అమ్మవారి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ఆదివారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక వాతావరణం నడుమ నిర్వహించిన ఈ వేడుకలకు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ముఖ్య అతిథిగా హాజరై ఉత్సవాలను ప్రారంభించారు. మహోత్సవాల్లో భాగంగా అమ్మవారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, నిర్ణీత ముహూర్తానికి కలశ స్థాపన చేశారు. ఉత్సవాల్లో పాల్గొనేందుకు ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు దేవాదాయ శాఖ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే రాము అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. పూజా కార్యక్రమాల అనంతరం వేద పండితులు ఎమ్మెల్యే రాముకు వేద ఆశీర్వచనాలు అందించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం అమ్మవారి శేష వస్త్రాలు, అమ్మవారి చిత్రపటం, లడ్డూ ప్రసాదాన్ని అందజేసి దేవాదాయ శాఖ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సీజీఎఫ్ (కామన్ గుడ్ ఫండ్) నిధులతో నిర్మించిన కాలక్షేప మండప భవనాన్ని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రారంభించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఉపయోగకరంగా ఉండేలా ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ధార్మిక సమావేశాలు నిర్వహించేందుకు ఈ మండపం ఎంతగానో దోహదపడుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ..కృష్ణాజిల్లాలో ప్రసిద్ధి చెందిన శ్రీ కొండాలమ్మ అమ్మవారి ఆలయంలో ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి మహోత్సవాల్లో పాల్గొనడం తనకు ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. వేమవరం శ్రీ కొండాలమ్మ అమ్మవారి ఆలయం ఎంతో ప్రాశస్త్యం కలిగిన పుణ్యక్షేత్రమని, ఇక్కడ నిర్వహించే ఉత్సవాలు భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందించడంతోపాటు గ్రామంలో పండుగ వాతావరణాన్ని నింపుతాయని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో గుడివాడ నియోజకవర్గంతో పాటు రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. శరన్నవరాత్రి మహోత్సవాలను భక్తులంతా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, అమ్మవారి కృపతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సౌభాగ్యం వెల్లివిరియాలని ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు. నవరాత్రి వేడుకల్లో జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, గుడ్లవల్లేరు మండల టిడిపి పోలవరపు వెంకటరావు, కొండలమ్మ గుడి చైర్మన్ ఈడే మోహన్, ఈవో ఆకుల కొండలరావు, టిడిపి నాయకులు కొడాలి రామరాజు, చేకూరు జగన్మోహనరావు, వెనిగళ్ళ నాగేశ్వరరావు, వల్లభనేని రంగబాబు, పెన్నేరు రమేష్, పెద్దిపోయిన రాజు, బొప్పన శివప్రసాద్,సుబ్బారెడ్డి, తోట మల్లి, వల్లభనేని సుబ్బారావు,అట్లూరి స్వరూప్,గోవాడ శివ,కంచర్ల ప్రకాష్,జోజి,అబ్దుల్ సత్తార్, కళ్యాణపు నవాబు, ఈడే కృష్ణ, తూము పద్మజ, ఏడుకొండలు, మరియు ఆలయ కమిటీ సభ్యులు...జనసేన నాయకులు:- తోట చిన్నారి, అడపా బాబి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

దేవి నవరాత్రులు వేడుకల్లో పాల్గొన్న కొవ్వలి నాయుడు





దేవీ శరన్నవరాత్రుల మహోత్సవాలను పురస్కరించుకుని నరసాపురం పట్టణం 1వ వార్డు లాక్‌పేట్‌లో కొలువుదీరిన దుర్గాదేవి అమ్మవారిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. జగన్మాత అనుగ్రహంతో నరసాపురం ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. అంతకుముందు ఆలయ ప్రాంగణానికి చేరుకున్న కొవ్వలి రామ్మోహన్ నాయుడు కి ఉత్సవ కమిటీ సభ్యులు, వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేదాశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా

జిల్లా షెడ్యూల్డు కులముల సేవా సహకార సంఘము లిమిటెడ్.,

చైర్మన్ దళిత నేతలతో ఆత్మీయ సమావేశం

ఆదివారం మధ్యాహ్నం 2:00 గం×× లకు డా. ఉండవల్లి శ్రీదేవి , ఛైర్ పర్సన్, మాదిగ కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులముల సేవా సహకార సంఘము, అమరావతి వారు నెల్లూరు జిల్లా పర్యటన సందర్భంగా నెల్లూరు జిల్లా దళిత నేతల తో ఆత్మీయ సమావేశము మరియు కార్యాలయ సిబ్బందితో సమీక్షా సమావేశము నిర్వహించెదరు మరియు ఇతర కార్యకమాలకు విచ్చేయుచున్నారు కావున పై సమావేశమునకు తప్పక హాజరు కావలసినధిగా కోరడమైనది.

అక్రమ కలపతో కూడిన వాహనం స్వాధీనం

కొయ్యలగూడెం మండలం గవరవరం సమీపంలో పట్టుబడిన అక్రమ కలప వాహనం.





ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలోని అక్రమ కలప తో వెళుతున్న బొలెరో వాహనాన్ని అటవీ శాఖ అధికారులు దినేష్ , వెంకన్న బాబు, కృష్ణ , స్వాధీనం చేసుకున్నారు, గవరవరం సమీపంలో ఏడు టేకు జాతి దిమ్మలతో కొయ్యలగూడెం వైపు వస్తుండగా వాహనాన్ని వెంబడించి పట్టుకున్నారు. కలపతో సహా వాహనాన్ని కన్నాపురం రేంజ్ కార్యాలయానికి తరలించారు. కాగా అక్రమ కలప విలువ లెక్కించాల్సి ఉందని అయితే చాగల్లు సమీపంలో సంచరిస్తున్న పెద్దపులిని బంధించే పనిలో ఉన్నామని వివరాలు సోమవారం వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.

గుడివాడ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన బంటిమిల్లి రోడ్డు లోని శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయంలో ..



గుడివాడ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన బంటిమిల్లి రోడ్డు లోని శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల తొలిరోజు....శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో అమ్మవారి భక్తులకు దర్శనమీచ్చారులిఉత్సవాల రెండో రోజు సోమవారం శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకరణలో.... అమ్మవారి భక్తులకు దర్శనమీస్తారని ఆలయ ధర్మకర్తల కమిటీ చైర్మన్ పట్టపు చిన్న, ఈవో కందుల గోపాలరావు తెలిపారు

శ్రీ గౌరీ శంకర్ స్వామి వారి దేవస్థానం (చిన్న శివాలయం)లో...

శ్రీ గౌరీ శంకర్ స్వామి వారి దేవస్థానం (చిన్న శివాలయం)లో... శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు....ఉత్సవాల రెండో రోజు సోమవారం శ్రీ కాశీ అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారి భక్తులకు దర్శనమిస్తారని ఆలయ కమిటీ చైర్మన్ నేరుసు సుభాష్ చంద్రబోస్, ఈవో కందుల గోపాలరావు తెలిపారు



RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

నార్వే ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్‌లో 'దహిణి ది విచ్' చిత్రానికి గాను జేడీ చక్రవర్తికి ఉత్తమ నటుడు పురస్కారం

హైదరాబాద్ అక్టోబర్ 11 జన తెలంగాణ



విలక్షణ నటుడు జేడీ చక్రవర్తి నటించిన 'దహిణి ది విచ్' చిత్రానికి మరో అంతర్జాతీయ పురస్కారం లభించింది. కేన్స్ ఫిలిం ఫెస్టివల్‌కు ధీటుగా నిర్వహించే నార్వే ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్‌లో 'దహిణి ది విచ్' చిత్రానికి గాను జేడీ చక్రవర్తికి ఉత్తమ నటుడు పురస్కారం లభించింది. ప్రపంచవ్యాప్తంగా 150 నామినేషన్స్ రాగా బెస్ట్ లీడ్ యాక్టర్ కేటగిరీలో జేడీ చక్రవర్తికి ఈ అవార్డ్ రావడం గొప్ప విషయం.ఇప్పటికే ఎన్నో ఫిలిం ఫెస్టివల్స్ లో ఈ చిత్రం అనేక అవార్డ్స్ ను కైవసం చేసుకుంది. తాజాగా నార్వే ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్‌లో 'దహిణి' ఉత్తమ చిత్రం అవార్డ్ ను సైతం దక్కించుకుంది. ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమంది ప్రముఖ నటులు ఈ నామినేషన్ లో ఉండగ భారతీయ నటుడు జేడీ చక్రవర్తి కి ఈ అవార్డ్ దక్కడం గర్వించదగ్గ విషయం. ఈ సందర్భంగా
జేడీ చక్రవర్తి మాట్లాడుతూ .. 'ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి పొందిన హేమాహేమీలు రూపొందించిన చిత్రాలతో పోటీపడి 'దహిణి' ఉత్తమ చిత్రం అవార్డ్ దక్కించుకోవడం భారతీయ చలనచిత్ర పరిశ్రమ కి గర్వ కారణం , అలానే దాదాపు 150 నామినేషన్లలో వరల్డ్ వైడ్ నటులు ఉండగా , బెస్ట్ లీడ్ యాక్టర్ అవార్డ్ నన్ను వరించడం నన్నెంతో ఆనందానికి గురి చేసింది. ఇలాంటి చిత్రాలు చాలా అరుదుగా వస్తుంటాయి, నన్ను నమ్మి ఈ క్యారెక్టర్ ను నా కిచ్చిన దర్శకుడు రాజేష్ టచ్ రివర్ కి, అలానే నార్వే ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ నిర్వాహకులకు నా కృతజ్ఞతలు తెలుపుతున్నా' అని అన్నారు.
ఇంతకుముందు ఈ సినిమా అంతర్జాతీయ స్థాయిలో పలు గౌరవాలు దక్కించుకుంది. ఆస్ట్రేలియా టైటాన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్, పసిఫిక్ బీచ్ ఇంటర్నేషనల్ ఫెస్టివల్, స్వీడిష్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్, ఎకో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్లో ఈ చిత్రం దాదాపు 18 అంతర్జాతీయ అవార్డులను కైవసం చేసుకుని రికార్డు సృష్టించింది. రాజేష్ టచ్ రివర్ దర్శకత్వం వహించిన 'దహిణి ది విచ్' సినిమాలో జేడీ చక్రవర్తితోపాటు.. తనిష్ట ఛటర్జీ, శ్రుతి జయన్ కీలకపాత్రలలో నటించారు. సునీతా కృష్ణన్, ప్రదీప్ నారాయణన్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మించారు.

దీపావళి సందర్భంగా నవంబర్ 6న రానున్న విజయ్ ఆంటోని 'నాన్న కుట్టి'

జన తెలంగాణ సినిమా 11

డిఫరెంట్ కాన్సెప్ట్, కంటెంట్ బేస్డ్ చిత్రాలతో ఆకట్టుకునే విజయ్ ఆంటోని ప్రస్తుతం 'నాన్న కుట్టి' అంటూ ఆడియెన్స్ ముందుకు రానున్నారు. ఫాదర్ అండ్ డాటర్ సెంటిమెంట్‌తో ము. మారన్ దర్శకత్వంలో విజయ్ ఆంటోనీ హీరోగా చేస్తున్న చిత్రం 'నాన్న కుట్టి'. యాక్షన్, కుటుంబ భావోద్వేగాలు, ఇంటెన్స్ డ్రామాగా ఈ మూవీని రూపొందిస్తున్నారు. విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పోరేషన్ బ్యానర్ మీద మీరా విజయ్ ఆంటోని నిర్మాతగా ఈ సినిమా తెరకెక్కుతోంది. ఈ మూవీకి సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్ అధినేత రామంజనేయులు జవ్వాజీ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.
ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. దీపావళి సందర్భంగా ఈ మూవీని నవంబర్ 6న విడుదల చేయబోతోన్నారు. దీపావళి సెలవులు కలిసి వచ్చేలా ఈ మూవీ రిలీజ్‌ని ప్లాన్ చేసినట్టు కనిపిస్తోంది. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పోస్టర్‌లను గమనిస్తే.. ఈ సినిమాలో తండ్రీకూతుళ్ల సెంటిమెంట్‌ని ప్రధానంగా చూపించబోతోన్నారని అర్థం అవుతోంది.
ఈ చిత్రంలో ప్రీతి అస్రాని, లిథన్య, భగవతి పెరుమాళ్, హరిప్రియ ఇసై, అరువి మధన్, చిత్ర లక్ష్మణన్, శ్రీజ రవి, వెట్టై ముత్తుకుమార్, జెస్సన్ దివాకర్, మురుగానందం, మున్నార్ రమేష్, లిస్సీ ఆంటోని, కుమార్ నటరాజన్, విజయన్, ప్రవీణ, హరిత, హరిప్రియ తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు.
రాజీవ్ రాజేంద్రన్ సినిమాటోగ్రఫర్‌గా పని చేయగా, విజయ్ ఆంటోనీ సంగీతం అందించడంతో పాటు ఎడిటర్‌గా కూడా వ్యవహరించారు. ఎ. రాజా ప్రొడక్షన్ డిజైన్ బాధ్యతలు నిర్వర్తించారు.
యాక్షన్, ఫ్యామిలీ ఎమోషన్స్, భావోద్వేగ కథనం, హృద్యమైన సంగీతం, ఆకట్టుకునే స్క్రీన్‌ప్లేతో 'నాన్న కుట్టి' చిత్రం రానుంది. నవంబర్ 6న ఈ చిత్రం గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.
తారాగణం : విజయ్ ఆంటోని, ప్రీతి అస్రాని, లిథన్య, భగవతి పెరుమాళ్, హరిప్రియ ఇసై, అరువి మధన్, చిత్ర లక్ష్మణన్, శ్రీజ రవి, వెట్టై ముత్తుకుమార్, జెస్సన్ దివాకర్, మురుగానందం, మున్నార్ రమేష్, లిస్సీ ఆంటోని, కుమార్ నటరాజన్, విజయన్, ప్రవీణ, హరిత, హరిప్రియ తదితరులు



సాంకేతిక సిబ్బంది:
రచయిత ఉ దర్శకుడు: ము. మారన్
నిర్మాత: మీరా విజయ్ ఆంటోని
సహ నిర్మాత: సర్వంత్ రామ్ క్రియేషన్స్ (రామాంజనేయులు జవ్వాజి)
సంగీతం: విజయ్ ఆంటోని
సినిమాటోగ్రఫీ: రాజీవ్ రాజేంద్రన్
ఎడిటర్: విజయ్ ఆంటోని
ప్రొడక్షన్ డిజైనర్: ఎ రాజా
కాస్ట్యూమ్స్: జి అనూష మీనాక్షి
ూూూ: సాయి సతీష్

'కాస్ట్' టీజర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. సినిమా సూపర్ డూపర్ హిట్ కావాలని కోరుకుంటున్నాను: టీజర్ లాంచ్ ఈవెంట్ లో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

జన తెలంగాణ సినిమా 11

వరుణ్ సందేశ్, గగన్ బాబు, సత్యం రాజేష్, రవి సోషల్ డ్రామా 'కాస్ట్'(జుర్‌వ) ఇంటెన్స్ అండ్ గ్రిప్పింగ్ టీజర్ లాంచ్
వరుణ్ సందేశ్, గగన్ బాబు , సత్యం రాజేశ్, రవి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సోషల్ డ్రామా 'కాస్ట్'. ఏకే జంపన్న రచన, దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని గోల్డెన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తోట లక్ష్మీ కోటేశ్వరరావు నిర్మిస్తున్నారు. కశిక కపూర్, దివి వద్యా కథానాయికలుగా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌తో ఆసక్తిని పెంచిన చిత్ర బృందం తాజాగా ఇంటెన్స్ అండ్ గ్రిప్పింగ్ టీజర్‌ను లాంచ్ చేసింది.
కుల వివక్ష అనే ప్రధాన ఇతివృత్తాన్ని పరిచయం చేస్తూ టీజర్ ప్రారంభమవుతుంది. అగ్రకులానికి చెందిన వారి ఇంట్లోకి తమకు ప్రవేశం లేదని ఓ తండ్రి తన కొడుకుకు చెప్పే సన్నివేశంతో కథలోని సామాజిక అంశాన్ని పరిచయం చేశారు. ఆ తర్వాత కుల వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించే ఓ పోలీస్ అధికారి పాత్రను చూపించారు. గ్రామంలో వరుసగా జరిగే దారుణ హత్యలతో కథ మరింత ఉత్కంఠభరితంగా మారుతుంది. వరుణ్ సందేశ్, సత్యం రాజేశ్, నాగబాబు, రాజా రవీంద్ర, యాంకర్ రవి, దివి వద్యా పోషిస్తున్న కీలక పాత్రల తాలూకు గ్లింప్స్ టీజర్‌లో ఆకట్టుకున్నాయి.



దర్శకుడు ఏకే జంపన్న సున్నితమైన సామాజిక అంశాన్ని ఎంచుకుని, దానికి డ్రామా జోడిస్తూ ఆసక్తికరమైన సోషల్ థ్రిల్లర్‌గా తెరకెక్కించినట్లు టీజర్ చూస్తే అర్థమవుతోంది. కథను ముందుకు నడిపించడంలో ప్రతి పాత్రకూ ప్రాధాన్యం ఉన్నట్లు కనిపిస్తోంది.
వరుణ్ సందేశ్ తన ఇంటెన్స్ నటనతో ఆకట్టుకోగా, పోలీస్ అధికారి పాత్రలో గగన్ బాబు పవర్‌ఫుల్‌గా కనిపిస్తున్నారు. సత్యం రాజేశ్ తన పాత్రతో ఆసక్తిని

విజయ్ దేవరకొండ "రణబాలి" సినిమా నుంచి 'కోబలి..' లిరికల్ సాంగ్ రిలీజ్



ఈ నెల 16న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న మూవీ

జన తెలంగాణ సినిమా 11

విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తున్న భారీ పాన్ ఇండియా మూవీ "రణబాలి". ఈ సినిమాకు రాహుల్ సంకృత్యన్ దర్శకత్వం వహిస్తున్నారు. రశ్మిక మందన్న హీరోయిన్ గా నటిస్తోంది. టీ సిరీస్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై "రణబాలి" సినిమాను ప్రొడ్యూసర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ హ్యూజ్ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఈ నెల 16న విజయదశమి పర్వదినం సందర్భంగా "రణబాలి" సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.
ఈ రోజు "రణబాలి" సినిమా నుంచి మేకర్స్ 'కోబలి..' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. ఈ సాంగ్ కు అజయ్ - అతుల్ గూస్ బంప్స్ తెప్పించేలా ట్యూన్ కంపోజ్ చేయగా, కేశవాదిత్య పవర్ ఫుల్ లిరిక్స్ రాశారు. వి.ఎం. మహాలింగం మెస్మరైజ్ చేసేలా పాడారు. 'కోబలి..' సాంగ్ ఎలా ఉందో చూస్తే - ' రేగే ఉరుము దరువు మిన్ను ముట్టగా, అష్టదిక్కులే పిక్కటిల్లవా, రేగే ఉరుము దరువు నిన్ను ముట్టగా, అష్టదిక్కులే పిక్కటిల్లవా, జోగే రెయ్యిలోన పగల సెగలిలా పొగులుతుండగా పగలు పుట్టదా, మూగే సావునైన సంపడానికి సత్తువియ్యరా కాలకాలుడా, పెన్నేరల్లె తేరు ఉరకలెత్తగా సిందు తొక్కమా భద్రమల్లడా...' అంటూ సాగుతుందీ పాట. ఈ పాటలో విజయ్ దేవరకొండ ఫెరోషియస్ గా కనిపించి ఆకట్టుకుంటున్నారు.

నటీనటులు - విజయ్ దేవరకొండ, రశ్మిక మందన్న, ఆర్నాల్డ్ వోస్లూ, తదితరులు
టెక్నికల్ టీమ్
బ్యానర్ - మైత్రీ మూవీ మేకర్స్
సమర్పణ - గుల్షన్ కుమార్, భూషణ్ కుమార్, టీ సిరీస్ ఫిలింస్
ప్రొడ్యూసర్స్ - నవీన్ యెర్నేని, రవిశంకర్
స్టోరీ, డైరెక్షన్ - రాహుల్ సంకృత్యన్
కో ప్రొడ్యూసర్స్- అనురాగ్ పర్వతనేని, శివ్ చనన
సీఈవో - చెర్రి
మ్యూజిక్ - అజయ్ - అతుల్
డీవోపీ - నీరవ్ షా, జిష్ణు భట్టాజిష్ణు భట్టాచర్జీ
రైటర్ - ప్రమోద్ తమ్మినేని
ప్రొడక్షన్ డిజైనర్ - శివం రావు నాగసాని
ఎడిటర్ - కార్తీక శ్రీనివాస్ ఆర్
చీఫ్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ - ఆర్ చంద్రశేఖర్
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ - చెంబోలు సాయి ఆదిత్య
కొరియోగ్రఫీ - కృతి మహేశ్
కాస్ట్యూమ్ డిజైనర్ - అర్చన రావు
ఆర్ట్ డైరెక్టర్ - విఠల్ కోసనం
వీఎఫ్ఎక్స్ సూపర్ వైజర్ - సునీల్ రాజు చింత
యాక్షన్ కొరియోగ్రాఫర్స్ - యెన్నిక్ బెన్, ఆండీ లాంగ్ గ్యుయెన్, రాబిన్ సుబ్బు

గ్యాంగ్‌స్టర్ మోడ్ యాక్టివేటెడ్!

ఇటీవలే 'ది ప్యారడైజ్' సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించారు కథానాయకుడు నాని. అందులో ఆయన రెండు జడలతో ఊర మాస్ లుక్‌లో అందర్నీ అలరించిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడాయన 'బ్లడీ రోమియో' కోసం పూర్తిగా స్టైలిష్ లుక్‌లోకి మారిపోయారు. 'ఓజీ' విజయం తర్వాత సుజీత్ దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ సినిమా వచ్చే వారం నుంచి చిత్రీకరణ ప్రారంభించుకోనున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే తాజాగా నానిపై ఫొటో షూట్‌ని పూర్తి చేశారు. దీనికి సంబంధించి ఓ ప్రత్యేక వీడియోను నెట్టింట పంచుకున్నారు. "గ్యాంగ్‌స్టర్ మోడ్ యాక్టివేటెడ్.. ఇంక రచ్చ రచ్చే" అంటూ దానికి ఓ ఆసక్తికర వ్యాఖ్యని జోడించారు. ఈ వీడియోలో నాని లుక్.. తన హెయిర్ స్టైల్ చూస్తుంటే మునుపెన్నడూ చూడని ఓ సరికొత్త స్టైలిష్ అవతారంలో సుజీత్ తనని చూపించనున్నట్లు అర్థమవుతోంది. ఇదొక వినూత్నమైన గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామాగా ముస్తాబు కానుంది. నాని ఇందులో చెఫ్‌గా.. గ్యాంగ్‌స్టర్‌గా రెండు కోణాల్లో సాగే పాత్రలో అలరించనున్నారు. ఈ సినిమా సింహభాగం చిత్రీకరణ విదేశాల్లో జరగనుంది. ఇందులో ప్రీతి ముకుందన్ కథానాయికగా కనిపించనున్నట్లు ప్రచారం జరుగుతోంది.



Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775